www.prajadarbar.net

31 YEARS ANNIVERSARY

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 328 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Wednesday, March,11, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## త్వరలోనే ఇరాన్ యుద్ధం
# ముగుస్తుంది..
## ఇంధన ధరలు దిగి వస్తాయి - ట్రంప్



వాషింగ్టన్,మార్చి10: ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్‌కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గు తు న్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూ డాగట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏ మోయుద్దా నికిత్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగు స్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.



- తెలంగాణ నూతన గవర్నర్ గా శివప్రతాప్ శుక్లా
- శుక్లా ఉత్తరప్రదేశ్ కు చెందిన రాజకీయవేత్త
- గతంలో కేంద్ర మంత్రిగా కూడా పని చేసిన శుక్లా..

## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్
# శివప్రతాప్ శుక్లా..
## స్వాగతించిన సిఎం...

హైదరాబాద్,మార్చి10 : తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగ ళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్ పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదిత రులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతా ధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్న ర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.

## ఈ నెల 13న.. చర్లపల్లి-కామాఖ్య అమృత్ భారత్ రైలు... ప్రారంభం..

**- మార్చి 13న కామాఖ్యలో ప్రారంభించనున్న రైల్వే శాఖ**

హైదరాబాద్,మార్చి10:
హైదరాబాద్‌లోని చర్లపల్లి స్టేషన్ నుంచి అసోంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాఖ్య వర కుకొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును న డపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే మంగళవారం ప్రకటించింది. ఈ కొత్త రైలు సర్వీసును మార్చి 13న కామాఖ్యలో లాంఛనంగా ప్రారంభించ నున్నారు. ఈ



రైలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల ను ఈశాన్య రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉండే అసోంతో కలుపుతుంది. ఈ రైలులో స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి.

# వంటగ్యాస్ ఆందోళన...



- 10 శాతం మేర ఉత్పత్తి పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు
- భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్న కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి,10: వంటగ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంటగ్యాస్ ను బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 10శాతం మేర ఉత్పత్తినిపెంచాలని ఇంధన ఉత్పత్తి కంపె నీ లకు ఆదేశాలు జారీ చేసింది. ఇంధన ఉత్పత్తిపై ఆందోళనలు రేకెత్తుతున్న నేపథ్యంలో ప్రధా ని నరేంద్ర మోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశా ంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఉన్నతస్థాయి చర్చలు జరిపా రు. ఎల్పీజీ నిల్వలు, సరఫ రాపై సమీక్ష జరి పారు. కాగా ఐవోసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీ ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కేంద్ర ప్రభుత్వ ం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కమర్షియల్ ఎల్పీజీ వాస్తవ అవస రాలను గ్యాస్ కంపెనీలు అందుకోవాల్సిం దేనని ఇంధన కంపెనీలకు స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో కొంత సంక్షోభం వాస్తవమే కానీ పెట్రోలియం ఉత్పత్తుల ప్రస్తుతానికి ఇబ్బంది లేదని కేంద్రం తెలిపింది.



## రంగానాయక్ సాగర్‌పై
# ఎందుకీ తాత్సారం
## ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
## మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,మార్చి10:
రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సా గర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్ర మంత్రి మీడి యాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగా పూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు



అ ందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగ నాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు.

## తెలంగాణలో
# 'ఆపరేషన్ క్రాక్‌డౌన్'



## 208 మంది అరెస్ట్..!

తెలంగాణలో సైబర్ మోసగాళ్లకు సహకరిస్తున్న వారిపై రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) ఉక్కుపాదం మోపింది. 'ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0' పేరుతో ఫిబ్రవరి 25న ప్రారంభించిన ఈ రాష్ట్రవ్యాప్త ఆపరేషన్‌లో భాగంగా 208 మందిని అరెస్ట్ చేసినట్లు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖా గోయల్ మంగళవారం తెలిపారు. నిందితుల్లో ఇద్దరు బ్యాంకు ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఏడుగురు విద్యార్థులు, 15 మంది మహిళలు, ఇద్దరు లెక్చరర్లు, విద్యుత్ శాఖ ఉద్యోగి కూడా ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా జరుగుతున్న సైబర్ మోసాలకు సంబంధించిన నగదు బదిలీలకు ఉపయోగించే 'మ్యూల్ ఖాతాల'పై ఈ ఆపరేషన్ కేంద్రీకరించింది. నిందితులు 5 శాతం వరకు కమీషన్ తీసుకుని తమ బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించినట్లు దర్యాప్తులో తేలింది. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటాను విశ్లేషించిన టీజీసీఎస్‌బీ, తెలంగాణలో తెరిచిన అనుమానాస్పద ఖాతాలను గుర్తించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా 512 మంది సిబ్బందితో కూడిన 137 పోలీస్ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా 137 బ్యాంకు బ్రాంచ్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. దేశవ్యాప్తంగా 9,451 కేసులతో సంబంధం ఉన్న 1,888 మ్యూల్ ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాల ద్వారా సుమారు రూ.100 కోట్ల మోసం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. అరెస్టయిన వారిలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, జూబ్లీహిల్స్ మర్చంట్ కో-ఆపరేటివ్ బ్యాంకులకు చెందిన ఇద్దరు ఉద్యోగులు కూడా ఉన్నారు. వీరు సరైన కేవైసీ నిబంధనలు పాటించకుండా ఖాతాలు తెరిచేందుకు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు.

UDGAM · Unclaimed Deposits Gateway To Access inforMation

మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి



UDGAM లో దాన్ని కనుగొని బ్యాంక్ నుండి దాన్ని ఎలా పొందాలో తెలుసుకోండి

- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.

UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.




UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి
ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# తెలంగాణ ప్రభుత్వం పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తుంది

## రైతులంతా పాల ఉత్పత్తిని పాడి సంపదను పెంచాలి:మంత్రి పొన్నం





హుస్నాబాద్, మార్చి 10 ప్రజాదర్బార్:హుస్నాబాద్ నియోజకవర్గం పోతారం (ఎస్) గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పర్యటించారు.అనంతరం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు ఎఫ్ ఎం డి టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పరమేశ్వర సిమెంట్ బ్రిక్స్ ఇండస్ట్రీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పక్షాన రాష్ట్రంలో పశు సంపద పెంచడానికి వ్యాదులు నివారించడానికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేసే ఎఫ్ ఎం డి టీకా ఉచితంగా వేయడం జరుగుతుందనిపాడి పంట వ్యవసాయానికి అనుబంధంగా ఆవులు పెంచే కార్యక్రమం ఎప్పటి నుండో ఉందని రైతులను కోరుతున్న ఎరువులకు ఉపయోగపడి , మన ఆరోగ్యాన్నిచ్చే పాల ఉత్పత్తి పెంచడానికి రైతులంతా పాడి సంపద పెంచాలని కోరారు. ఆవుల పెంపకాన్న ప్రోత్సహించాలని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం బర్రెలు ఆవులు కొనుగోలు చేయడానికి సహకరిస్తుందని తెలంగాణ లోని పాడి సంపద పెంచడానికి ఉపయోగపడాలని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ చేపట్టిందని ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ,అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు.స్త్రీలు స్వయం శక్తితో ఎదగాలని అప్పుడే సమాజంలో మహిళలకు గుర్తింపు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ సర్పంచ్ మామిడి చంద్రకళ, ఉపసర్పంచ్ బొమ్మ గాని రాజ్ కుమార్ గౌడ్, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల ఘర్షణ పంచాయితీ విద్యార్థుల పై ప్రభావం

## ప్రభుత్వ పాఠశాలలో అసలేం జరుగుతుంది ?-జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువు






బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. నలుగురికి ఆదర్శంగా ఉండి పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులు గొడవ పడడంతో విద్యార్థులు అటు గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే ఘర్షణకు దిగుతున్నారు. కామారెడ్డి నసురుల్లాబాద్ మండల పరిధిలోని బొమ్మన్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బాధితుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు నసురుల్లాబాద్ ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. సదరు ఉపాధ్యాయులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నసురుల్లాబాద్ మండల పరిధిలోని బొమ్మన్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల మధ్య అంతర్గత లొల్లి చిలికి చిలికి గాలి వానలా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఎల్స్ ప్రతిపాదన విషయంలో నంద్యాల శ్రీనివాస్ గణిత ఉపాధ్యాయుడు, రామోజీ శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయుడు వ్యక్తిగత కక్షల కారణంగా ఇద్దరు ఘర్షణ దిగారని తెలిపారు. ఈ క్రమంలో నంద్యాల శ్రీనివాస్ కోపంతో కుర్చీతో రామోజీ శ్రీనివాస్ కొట్టే క్రమంలో కుర్చీ భూమికి తగిలి కుర్చీ ముక్క వచ్చి బలంగా రామోజీ శ్రీనివాస్ ముక్కు వద్ద తగలడంతో ముక్కుకు గాయమైంది. తోటి ఉపాధ్యాయులు అతడిని నసురుల్లాబాద్ పీహెచ్ సీ కి తరలించారు. బాధితుడు పోలీస్ స్టేషన్ కు వెళ్తే యూనియన్ నాయకులు వచ్చి ఇరువురు రాజీ కోసం ప్రయత్నాలు చేశారు. చిన్న చిన్న విషయాలకు ఉపాధ్యాయులు విద్యార్థుల ముందే గొడవలు పడుతున్నారు. దీంతో ఒకరిపై ఒకరు ఆరోపించుకుంటూ తోటి ఉ పాధ్యాయులు, విద్యార్థుల ముందే ఘర్షణ పడ్డారు. అంతటితో ఆగకుండా ఆ గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు, ఎంఇఓ ఉపాధ్యాయుల పంచాయతీ పై చర్చించినట్లు తెలిసింది. సంతృప్తి చెందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలవడంతో ఉపాధ్యాయుల పంచాయితీ వల్ల తమ పిల్లల చదువు ఫలితాలపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఉపాధ్యాయుల మధ్య అనేక గొడవలు జరిగిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. గతేడాది బాన్సువాడ లోని కోన బాన్సువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ఉపాధ్యాయుడు, వ్యాయమ ఉపాధ్యాయుడు ఘర్షణ పడి ఒకరి పై ఒకరు పోలీసులు కు ఫిర్యాదు చేసుకున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకొని తమ పిల్లలకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు ఘన సన్మానం





మెట్పల్లి టౌన్ మార్చి 10 (ప్రజా దర్బార్) ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌లుగా గెలుపొందిన మున్నూరు కాపు ప్రజాప్రతినిధులకు గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్‌తో పాటు కౌన్సిలర్లు బొడ్ల రమేష్, నునుగొండ నరేష్, మాసుల ప్రవీణ్, బొడ్ల ఆనంద్, ధోనికెల నవీన్, అరిగెల రాకేష్‌లకు శాలువాలు కప్పి సంఘం సభ్యులు అభినందించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలోని మున్నూరు కాపు కుటుంబాలకు ఎప్పుడైనా ఏ ఆపద వచ్చినా తాము ముందుండి సహకరిస్తామని తెలిపారు. అలాగే పట్టణంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సంగు గంగాధర్, ఓల్లాడపు లింబాద్రి, బొడ్ల రాజేందర్, ఎశమేని గణేష్, బూరుగు గంగారెడ్డి బొడ్ల రాహుల్, జెట్టి రాజు, సంగు ప్రతాప్, కోట దుర్గరాజు, నోముల శివ, , వంగరాజు, బోయిని హనుమండ్లు, ఆకుల మారుతి షేర్ నర్సారెడ్డి, పూప్పల నగేష్ తదితర కులసంఘ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నాలలో సిల్ట్ తొలగింపు

### --సిల్ట్ పనులను పర్యవేక్షించిన మునిసిపల్ చైర్మన్ సమిశీడ్ల వాణి శ్రీనివాస్



జగిత్యాల, మార్చి10, (ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణంలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 47వ వార్డులో అతి పెద్ద గంజ్ లో గల నాలాలో జరుగుతున్న సిల్ట్ తొలగింపు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో రాబోవు వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా ఉండేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నాలాల శుభ్రత పనులను ప్రత్యేకంగా చేపట్టినట్లు తెలిపారు. గంజ్ నాలాలో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నామని అలాగే పట్టణ ప్రజలు మురికి కాలువలలో మరియు బహిరంగ ప్రదేశములలో చెత్త వేయవద్దని అవే తిరిగి మురికి కాలువలలో కలుస్తూ అంతరాయం కలిగిస్తున్నాయని కాబట్టి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమములో ప్రజలు భాగస్వాములు అయి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, శానిటరీ ఇన్స్పెక్టర్ లత, రాము,ఏ ఈ అనిల్, ఈ ఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్ హుస్సేన్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారణకు ఉచిత టీకాలు వేయించాలి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోషం



నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 10 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లాలోని పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం జీనుకుంట గ్రామంలో మంగళవారం జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి 8వ విడుత పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. యజమానులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నాయని చెప్పారు.నేటి నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు నిర్వహించే టీకాల కార్యక్రమాన్ని జిల్లాలోని 2 లక్షల 50 వేల పశు వులకు టీకాలు వేసేలా పశుసంవర్ధకశాఖఅధికారులుపూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన 65 టీముల ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల్లో టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు అందుకు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందర్భంగా కోరారు. పశు వులు వ్యాధుల బారిన పడకుండా టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ సందర్భంగా యజమానుల పశువులకు టీకాలు వేయించారు.అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్లు, డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణపై ఆరా తీశారు. గ్రామంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి పరిశుభ్రతకు పాటుపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

# సావిత్రి బాయి పూలె వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: సామాజిక సంస్కరణల ప్రథమ మహిళ, విద్యా దీప్తి అయిన సావిత్రి బాయి పూలె వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ స్మరించారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళలు చదువుకోవాలి, సమాజంలో సమాన హక్కులు పొందాలి అనే లక్ష్యంతో ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. అలాగే మహిళల విద్య, సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలు సమాజంలో నెరవేరేలా అందరూ కృషి చేయాలని జానయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్ దేగల జనార్దన్ గారు ,ఎ,రా మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ గారు ,ఎ,రా పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య గారు ,ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్ గారు,ఎ,రా మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా గారు ,ఎ,రా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొన్నే మంజుల గౌడ్ గారు ,ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్ కవిత,ఎ,రా ఆత్మకూరు(రా) మండలాధ్యక్షుడు బొల్లె సైదులు ,సూర్యాపేట మండలాధ్యక్షుడు సోమగాని లింగస్వామి, వల్లాల సైదులు యాదవ్,బారి అశోక్,మధు ,గుంటూరు విజయ్, వట్టె లింగరాజు ,ఉప్పునూతల కోటేష్,రమ్య సుమన్,శ్రీదేవి, దీప మాల, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట కార్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్, అసోసియేషన్ ఆధ్వర్యంలో..న్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కు ఘన సన్మానం



హుజురాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, మార్చి 10 (ప్రజా దర్బార్):కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద జమ్మికుంట కార్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యాంసాని శంకరయ్య ఆధ్వర్యంలో మంగళవారం రోజున జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్( దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్),ను జమ్మికుంట కార్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యాంసాని శంకరయ్య లతో పాటు పలువురు ఓనర్లు మరియు డ్రైవర్లు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శంకరయ్య మాట్లాడుతూ పలు డ్రైవర్ల ఓనర్ల సమస్యలను చైర్మన్ దిలీప్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు దిలీప్, మాట్లాడుతూ. ఎన్నో ఏళ్లుగా కారు వృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి. సుదూర ప్రాంతాలకు వెళ్లి వారు పడుతున్న కష్టాలు వివరిస్తూ ప్రభుత్వపరంగా కారు డ్రైవర్లకు ఎలాంటి సదుపాయాలు ఉన్న నా వంతు కృషిగా ప్రతి ఒక్క డ్రైవర్ అండ్ ఓనర్ కు లబ్ధి చేకూర్చేలా కృషి చేస్తానని చైర్మన్ మరియు వైస్ చైర్మన్, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల వినయ్, ఎండి రఫీక్, కనికే రవి, తిరుపతి, మడిపల్లి శ్రీనివాస్, రాచపల్లి అక్బర్, రాజేందర్, బాట శీను, డాన్ శ్రీను, అవినాష్, రాము, టైసన్ రవి, కటికే రాజు, ధార శ్రావణ్, కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### - మున్సిపల్ చైర్మన్ జయలక్ష్మి తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ రామలింగేశ్వర కాశీళ్లె.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చ్ 9 (ప్రజా దర్బార్ ): భాగంగా రాఘవేంద్ర కాలనీలో 9వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ రామలింగేశ్వర కాంళ్లే ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వ హించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయ లక్ష్మి నరసిం హులు యాదవ్ మున్సి పల్ కమిషనర్ జానకి రాములు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్య క్రమం లో చైర్ పర్సన్ మాట్లా డు తూ వార్డులో పరిశుభ్రంగా ఉంచు కోవాలని డ్రైనేజీ క్లీనింగ్ గాని చెత్తా చె దారాలు ఎక్కడపడితే అక్కడ వేయకుం డగా ప్రతిరోజు మున్సిప ల్ సిబ్బంది వారు వచ్చి మీ చెత్తను తీసుకెళ్తారని మీరు ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల అంటువా దులు దోమల బెడద ఎక్కువ అవకాశం ఉంది కాబట్టి పరిసరా లను పరిశుభ్రం గా ఉంచుకోవాలని తెలియజేశారు అదే విధంగా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చేట టు వంటి సంక్షేమ పథకా లలో అర్హులైన అందరికీ సంక్షే మ పథకాలను వచ్చే విధంగా స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమో హన్ రెడ్డి గారి సహకారంతో అర్హు లైన అందరికీ లబ్ధి చేకూరే విధంగా మా సహాయ సహకా రాలు ఉంటా యని అదేవిధం వార్డులో ఏ సమ స్య ఉన్నా మీరు మీ వార్డ్ కౌన్సిలర్ శ్రీ రామలిం గేశ్వర కాంళ్లే అన్న ద్వా రా మాకు తెలియజేయండి మీ స మస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసు కుంటామని త్రాగు నీ టి సమస్య డ్రైనేజీ సమస్య వీధి లైట్ల సమస్య ఏది ఉన్న మీరు తక్ష ణమే మీ కౌన్సిలర్ను సంప్రదిం చండి మీ కౌన్సిలర్ ద్వారా మా దృష్టికి తీసుకు వస్తే తక్షణమే పరి ష్కరించే విధంగా మా వంతు సహాయ సహకా రాలు అందిస్తా మని తెలియజేశారు ఇట్టి కార్య క్రమంలో తొమ్మిదో వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ ఆఫీసర్లు జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ఇంటర్ పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్



ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్  సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా పరిశీలించారు. ధర్మ కంచ లోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణ ను కలెక్టర్  పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్.. కేంద్రంలో హాజరైన విద్యార్థుల సంఖ్య,గైర్హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పూర్త య్యే వరకు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని,ఎలాంటి అవకతవకలకు చోటు చేసుకోకుండా సజావుగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు తాగునీరు,లైట్లు,ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.

## పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి..!



హుస్నాబాద్, మార్చి 10 ప్రజాదర్బార్ పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి అన్నారు మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్పర్సన్ మరియు కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో 14,16వ వార్డులలో చెత్తను తొలగించడం, స్టోన్ వాటర్ డ్రైన్ల వద్ద స్క్రీనింగ్ బార్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశు భ్రత తో పాటు పట్టణ పరిశుభ్రతను కాపాడాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ పట్టణంగా తయారుచేయాలని అన్నారు. స్ట్రోమ్ వాటర్ డ్రైన్ల జెసిబి సహాయంతో శుభ్రపరిచి స్క్రీనింగ్ బార్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు వద్దు.. ప్రగతి ముద్దు



వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్)10మార్చి: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అజాం జాహి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రగ్స్, మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఏసీపీ సోమనాథం నేతృత్వంలో అండర్ బ్రిడ్జి నుంచి బూడిదగడ్డ జంక్షన్ వరకు సుమారు 300 మంది విద్యార్థులు, ఆటో డ్రైవర్లతో ర్యాలీ చేపట్టారు. అనంతరం రాజశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, బూడిదగడ్డ జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ రహిత సమాజం కోసం ఉక్కుపాదంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేయగా, స్థానిక  సీఐ బొల్లం రమేష్, ఎస్సైలు నరేష్, శ్రవణ్, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత- మల్లన్న గుడికి రూ.51 వేల విరాళం

చేవెళ్ల, మార్చి 10(ప్రజాదర్బార్ ): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పలువురు పేర్కొన్నారు. చేవెళ్లకు చెందిన ఒగ్గు లక్ష్మయ్య కుమారుడు ఒగ్గు ప్రభాకర్ తన పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మల్లన్న గుడికి రూ.51 వేల విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఒగ్గు ప్రభాకర్ కుటుంబ సభ్యులను అభినందించారు. వారి కుటుంబంపై మల్లన్న స్వామి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- విధులకు హాజరు కానీ (06) గురులో (03)డాక్టర్లు (03) సిస్టర్లు సస్పెండ్. - 50 మంది బోధనా సిబ్బంది మరియు ఇతర సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తింపు - డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం. - ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో బయోమెట్రిక్ హాజరును పరిశీలించగా, మొత్తం 50 మంది బోధనా సిబ్బంది మరియు ఇతర సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, సంబంధిత విభాగాల అధిపతుల నుండి వివరణ కోరారు. అందులో 44 మంది సిబ్బందికి సంబంధించి హెచ్ఓడిలు సహేతుకమైన కారణాలను తెలియజేశారు. మిగిలిన 6 మందిలో (3)డాక్టర్లు (3) సిస్టర్లు గైర్హాజరీపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆసుపత్రిలో సేవలను మరింత ఉన్నత స్థితిలో తీర్చిదిద్దాలని



ఆదేశించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అత్యవసర విభాగంలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ తాండ గ్రామ పంచాయతీలో ఉచిత మెడికల్ క్యాంపు

జన్నారం, మార్చి 10 (ప్రజాదర్బార్)జన్నారం మండలం హాస్టల్ తాండ గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో గ్రామస్థులకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో ముఖ్యంగా క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రస్తుత కాలంలో రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. వేసవికాలంలో తగినంత నీరు తాగడం, ఎండలో ఎక్కువసేపు తిరగకుండా ఉండడం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి డాక్టర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయతీ సెక్రటరీ అంజయ్య, న్యాయవాది సంతోష్, వార్డ్ మెంబర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.




# ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 గా జగిత్యాల పట్టణానికి చెందిన జి రచన ఎంపిక




జగిత్యాల, మార్చి10,(ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణములోని గోవింద్ పల్లి లో నివసిస్తున్న విద్యా వేత్త జి రచన ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 కు ఎంపిక అయ్యారు ఈ ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 ఆర్గనైజరు ఫోర్త్ స్క్రీన్ ఎడ్యుకేషన్ కొలాబరేషన్ విత్ పండిట్ ధర్మ ప్రకాష్ శర్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ( రాజస్థాన్ ) వారు రచనను ఈ 2026 సంవత్సరం నకు ఎంపిక చేసారు  సపోర్టింగ్ ఉమెన్ లెడ్ ఎడ్యుకేషన్ ఈ అవార్డును ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి అంటే ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు ఎవరిని గుర్తిస్తుందంటే ఎవరైతే ఇతరులలో మార్పును తీసుకొస్తూ, అనగా మహిళల్లో చైతన్య నింపుతూ మహిళలను ఉన్నతంగా తీర్చిదిద్దుతారో అలాంటి వారిని గుర్తించి అవార్డు ని ఇస్తుంటారు ఇది ఆన్లైన్ ఓటింగ్ తో పాటు ఆ సమస్త ఎవరైతే కరెక్ట్ పర్సన్ అనుకుంటారో వారికి ఈ అవార్డు ఇవ్వడం అనేది జరుగుతుంది అందులో భాగంగా మార్చ్ 08 న జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా ఇన్స్పైరింగ్ ఉమెన్ అవార్డు 2026 కు జి.రచన జూనియర్ లెక్చరర్ ( ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్) ఎన్నిక కావడం జరిగింది అని మా ప్రతినిదికి తెలిపారు ఈ అవార్డ్ పొందటం పట్ల బందువులు ,అధ్యాపకులు , మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు మునుముందు ఇలాంటి అవార్డులు మరిన్ని పొందాలని కోరారు

# - నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి
# ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

**- రికార్డులు, ఫైల్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి-కలెక్టర్ గరిమ అగ్రవాల్-ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐడీఓసీలో ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ**





రాజన్న సిరిసిల్ల, మార్చి –10, ప్రజాదర్బార్ ప్రతినిధి : ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత .. పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పీ ఆర్, ఆర్ అండ్ బీ, బీసీ సంక్షేమ శాఖ, డీటీ సీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు.  ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లిప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్ లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు.  పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పై మురుగు నీరు పారు తుంది



మద్దూర్ మున్సిపాలిటీ మార్చి 10 (ప్రజా దర్బార్) మద్దూరు: మున్సిపాలిటీ పరిధిలోని, రేణివట్ల, అమర్ గడ్డ, గజలమ్మ గుడి, వద్ద, అనేక వార్డులు దుర్గంధ భరితంగా, తయారయ్యాయి కొన్ని వార్డుల్లో కాలువలు లేకపోవడంతో రోడ్డుపై మురుగు పారుతుంది మరికొన్ని వార్డుల్లో కాలువల్లో చెత్త పెరుకుపోయింది పలు కాలనీల్లో కాల్వలు లేక రోడ్డుపై మురుగు పారుతుంది మద్దూరు, గజలమ్మ గుడి కాలనీలో కాలువలో మురుగు నిల్వ ఉండడంతో పందులు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి సమస్యను పలుమార్లు అధికారులకు, విన్నవించగా పట్టించుకోవడంలేదని, స్థానికులు ఆరోపిస్తున్నారు, ఈ విషయాన్ని, మున్సిపల్ చైర్మన్, ఢిల్లీ కర్, సరస్వతి, వద్ద,( ప్రజా దర్బార్) రిపోర్టర్, ప్రస్తావించగా, మొదటి ప్రాధాన్యతగా కాలువలు మురుగు తొలగింపునకు కృషి చేస్తామన్నారు అన్ని వార్డులో మురుగు తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రోడ్లను శుభ్రపర్చడానికి కృషి చేస్తామన్నారు,

## - డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత



నందిగామ మార్చ్10 (ప్రజాదర్బార్):–రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో మూడో విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నందిగామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కొమ్ము కృష్ణ నేతృత్వంలో ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమానికై నిరంతరం ప్రత్యేకంగా చొరవ చూపుతుందని తెలుపుతూ, గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామ నాయకులతో కలిసి సర్పంచ్ చర్చించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నేతలు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వినీల గగనమే వేదిక కాగా
సుదూర తీరాల నుండి
తరలి వచ్చు  దైవమునకు
విహగాళి  సుస్వరాల స్వాగతం

ఎద కనుమల  ఉదయించే
ఉత్సాహపు ఊహలతో
మది నిండిన  మమతల రాగం
చేసే సడిలేని సందడి

వేకువ  నాదానుసంధానముతో
వికాస భరిత ఉత్తేజముగా
వేడుకగా తోచును జగమే
వెలుగుల వానలో...

అందాలెన్నో చిందే
భువి సీమలో.....
వెలుతురు పరచిన
మెరుపులు జిలుగులే అన్నీ...

అలలే మువ్వలుగా
ఆడి నర్తించగా కడలి
జలతారు శాలువతో
దినకరుడి  సన్మానం

ఊటగ ఊరే ఊహలతో
పాటగ మలచిన మాటలతో
చాటి చెప్పగా  అది మారె ఇలా
తేట తెలుగు తేనెవాకగా!

రచన: బంట్రోతురామాంజనేయులు ఎంఏ, ఎంఏ, బి.ఎడ్.
సద్దలోని పల్లిగ్రామం, మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా.



# రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దళారులు, ట్రేడర్ వ్యాపారులు..!

## కవ్వ వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్

హుస్నాబాద్ మార్చి 10 ప్రజా దర్బార్హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కొవ్వ వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ధర 2400 ఉంటే మధ్య దళారీలు వ్యాపారులు ట్రేడర్లు కేవలం 1800 రూపాయలకే కొనుగోలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారుఅలాగే మట్టి మరియు సంచి పేరుతో తరువు దాదాపు 5 కిలోలు తీసివేయడం జరుగుతుందని తెలిపారు.దీనిపై ఇప్పటివరకుమార్కెట్ పాలకవర్గం కాని మార్కెట్ అధికారులు స్పందించడం లేదని అన్నారువ్యాపారస్తులకు ట్రేడర్స్‌కు మార్కెట్ కమిటీ మరియు అధికారులు వత్తాసు పలుకుతున్నారనికాబట్టి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలంటే వెంటనే స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని మార్క్ ఫెడ్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# హైదరాబాద్‌కు భారీగా తరలిన తెలంగాణ ఉద్యమకారులు

## -ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: గుండేటి ఐలయ్య యాదవ్




పెద్దపల్లి,మార్చి10(ప్రజాదర్బార్):జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం హైదరాబాద్‌లో గన్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమం మిలియన్ మార్చ్ కార్యక్రమానికి ఉద్యమకారులు భారీ ఎత్తున తరలివెళ్లారు.రాష్ట్ర కన్వీనర్ మరియు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు సుల్తానాబాద్ నుండి బయలుదేరారు.ఈ సందర్భంగా ముందుగా పెద్దపల్లి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి,కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు.అనంతరం"జై తెలంగాణ--తెలంగాణ అమరవీరులకు జోహార్"అంటూ నినాదాలు చేస్తూ హైదరాబాద్‌కు బయలుదేరారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దాదాపు 13 సంవత్సరాల పాటు నిరంతరంగా పోరాటం చేశామని తెలిపారు.రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని నమ్మకంతో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపామని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది ఉద్యమకారులు ఉన్నారని,రాష్ట్ర సాధన కోసం తమ ఆర్థిక వనరులను ఖర్చు చేసి తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు,రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్,ఎంపీ వంశీ నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దొబ్బడ చంద్రకళ,నూనె రాజేశం,బింగి రాజు,మంతిని విజయ్ కుమార్,గోగుల రాజిరెడ్డి,చర్లపల్లి సురేష్ గౌడ్,ఆల శ్రీనివాస్ రెడ్డి,లలితా ఠాగూర్,కందుల అశోక్ పటేల్,జనగామ రవి,గుజ్జుల పద్మ,జ్యోతి ఠాగూర్,మద్దెల సంజీవ్,కట్ల ప్రతాప్,గోవిందుల ఎల్లస్వామి,గుర్రాల వీరేశం,పంగ రవి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణం లో శతాధిక వృద్ధురాలు అర్వపెల్లి అమృతబాయి మృతి

## --మృత దేహాన్ని కరీంనగర్ మెడికల్ కాలేజ్ కు అందజేసిన కుటుంబ సభ్యులు





జగిత్యాల, మార్చి10,(ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణంలో అరవింద్ నగర్ కు చెందిన అర్వపెల్లి అమృతాభాయి (100) సం. గత కొంతకాలంగా వయసుపై బడి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.దీంతో వారి కుటుంబ సభ్యులు ఆమె మృతదేహాన్ని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, ఎమ్మెల్యే సంజయ్ సమక్షంలో కరీంనగర్ మెడికల్ కాలేజీ కు అందజేశారు.ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మానవ శరీర దానం అనేది వైద్య విద్య మరియు శాస్త్రీయ పరిశోధన కోసం మనిషి సహజ మరణానంతరం మొత్తం మృత శరీరాన్ని వైద్య విద్యార్థులకోసం వైద్య కళాశాలకు దానం గా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని, దేశంలోని అనాటమీ చట్టం భవిష్యత్ వైద్యులకు శిక్షణ ఇవ్వడానికి మరియు కొత్త శస్త్రచికిత్సా పద్ధతులను అభివృద్ధి చేయడానికి ఇది చాలా ముఖ్యమైనదని వెల్లడించారు.దానం చేయబడిన మృత శరీరాలను వైద్య విద్యార్థులు శరీర నిర్మాణ శాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి ఉపయోగిస్తారనీ, మానవ శరీర నిర్మాణం మరియు అది ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడానికి వారికి ఎంతగానోసహాయపడుతుందన్నారు., కొత్త వైద్య పరికరాలను అభివృద్ధి చేయడానికి మరియు వినూత్న శస్త్రచికిత్సా విధానాలను అభ్యసించడానికి వైద్య పరిశోధకులు కూడా వీటిని ఉపయోగిస్తారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సమిండ్ల శ్రీనివాస్, చకినం కిషన్, పులి శ్రీధర్, బొడ్ల జగదీష్, కుటుంబ సభ్యులు, రాచకొండ నరేందర్, జిడిగే పురుషోత్తం, రేగొండ రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల వేళ విద్యార్థులకు అండ:లక్ష్మీనరసయ్య స్టేషనరీ వితరణ

చెన్నారావుపేట,(ప్రజాదర్బార్)మార్చి 10: చదువులో ప్రతిభ చాటుతూ అత్యధిక హాజరు శాతం కలిగిన విద్యార్థులకు తోడ్పాటునందించడం అభినందనీయమని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ తెలిపారు. మంగళవారం సూరిపల్లికి చెందిన లక్ష్మీనరసయ్య తన సొంత ఖర్చులతో సుమారు 5 వేల రూపాయల విలువైన స్టేషనరీ సామగ్రిని 10వ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు వంటి వస్తువులు అందించడం వారిని మరింత ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో విద్యార్థుల అభ్యున్నతికి దాతలు ముందుకు రావడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# శారీరక దృఢత్వానికి క్రీడలు అవసరం-క్రీడలతో ఒత్తిడి దూరం

## మెదక్ జిల్లా ఎస్పీ. డి . వి. శ్రీనివాస రావు



మెదక్ ప్రతినిధి, మార్చి 10: ( ప్రజా దర్బార్) శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ జెండా ఆవిష్కరించి క్రీడా పోటీలకు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడోత్సవాల ప్రారంభానికి ముందు నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించి సిబ్బంది నుంచి వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ అనేక సవాళ్లను ఎదుర్కొంటారని, అలాంటి పరిస్థితుల్లో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. అదేవిధంగా క్రీడా పోటీలు సిబ్బందిలో ఐక్యత, జట్టు భావన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విధుల్లో ఎంత నిబద్ధతతో పనిచేస్తారో, అదే ఉత్సాహంతో క్రీడల్లో కూడా పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కీలకంగా ఉంటాయని చెప్పారు. ఈ క్రీడోత్సవాల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, పరుగుపందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి పలు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ముగింపు కార్యక్రమంలో బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐలు మహేష్, రేణుక రెడ్డి, కృష్ణమూర్తి, జాన్ రెడ్డి, వెంకట రాజా గౌడ్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పశుసంపదను కాపాడుకోవడం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

## -కలెక్టర్ కుమార్ దీపక్-





దండేపల్లి, మార్చి 10 (ప్రజా దర్బార్) : పశుసంపదను కాపాడుకోవడం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకా శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో పశువులకు వేస్తున్న టీకాల ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి సోకడం వల్ల పశువులు నీరసించి, పాల దిగుబడి తగ్గడమే కాకుండా రైతులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ముందస్తుగా ఈ టీకాలు వేయించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు గ్రామంలోని ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయాలని, ఏ ఒక్కటి కూడా విడిచిపెట్టకూడదని అధికారులను ఆదేశించారు. పశువైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులం దరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు పశువులే నిజమైన సంపదని, వాటికి సీజనల్ వ్యాధులు సోకకుండా కాపాడుకోవాల్సిన రైతులపై ఉందన్నారు పశుసంవ ర్ధక శాఖ జిల్లా అధికారి యాకుబ్ రెడ్డి,ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, సర్పంచ్ సార్ల సోనియా, ఉప సర్పంచ్ కారుకూరి తిరుపతి, వైద్యాధికారులు ధనరాజ్,సుజాత,రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోటపలుకుల సత్తన్న,నాయకులు ముద్దసాని వేణు,తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పును వెంటనే అమలు పరచాలి

## గుంజాల భాస్కర్ రెడ్డి..



బోథ్, ప్రజాదర్బార్ మార్చ్10: తెలంగాణ ఉద్యమకారులకు 8 వారాల్లో ప్రతి నెల రూ.25 వేల పెన్షన్‌తో పాటు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గుంజాల భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ కరుణాకర్ రెడ్డి, తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి విజయసేనారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఉద్యమకారుల కమిషన్‌ను ఏర్పాటు చేసి వారి డిమాండ్లను పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు, ఉద్యమ సమయంలో సేవలు అందించిన విలేకరులకు ప్రతి నెల రూ.25 వేల పెన్షన్, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, 5 ఎకరాల భూమి, పిల్లలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కుంట వెంకటరమణ గౌడ్, దీటీ దేవిదాస్, వెంకటరమణ, ప్రకాష్ సింగ్, మల్లెపూల సుభాష్, అమర్ సింగ్ భీమ్ రావ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం దాతలకు కళాశాల కృతజ్ఞతలు...



చేవెళ్ల,మార్చి 10 (ప్రజాదర్బార్): విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం మరియు విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలు సేవాభావం, సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తాయని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కంచనలత అన్నారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.ఎ.జి. కార్యాలయ ఉద్యోగుల చారిటీ ట్రస్ట్ అందించిన విరాళంతో ఏప్రిల్ నెల వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేలా ఏర్పాట్లు చేసినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కళాశాలలో హాజరు శాతం కూడా పెరుగుతోందని తెలిపారు.మధ్యాహ్న భోజన కార్యక్రమానికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదన్నారు.ఫిబ్రవరి 28న 43 మంది, మార్చి 2న 42 మంది, మార్చి 4న 41 మంది, మార్చి 5న 45 మంది, మార్చి 6న 50 మంది, మార్చి 7న 45 మంది, మార్చి 9న 43 మంది, మార్చి 10న 50 మంది విద్యార్థులు భోజనం చేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా ఎ.జి. కార్యాలయ ఉద్యోగుల చారిటీ ట్రస్ట్ సభ్యులకు కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల సంక్షేమం కోసం వారు అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో బోధనా,బోధనేతర సిబ్బంది చూపుతున్న సేవలను కళాశాల యాజమాన్యం అభినందించింది.

## గ్రామపంచాయతీ హద్దులు నిర్ణయించండి



నందిగామ మార్చ్ 10 (ప్రజాదర్బార్):-రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం పరిధిలోని అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీ హద్దులు నిర్ణయించి తమ ఇబ్బందులను తొలగించాలని కోరుతూ మండల కేంద్రంలో తాసిల్దార్ సైదులుకు వినతి పత్రం సమర్పించారు గ్రామ సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి,పాలకమండలి సభ్యులు. నూతనంగా ఏర్పడిన మా గ్రామ పంచాయతీ హద్దులు తెలియక ఇబ్బందులు పడుతున్నామని, హద్దులు నిర్ణయించి తమ ఇబ్బందులను తొలగించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి:ఎమ్మెల్యే




ఇంద్రవెల్లి ప్రజాదర్బార్ 10: ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలో వైద్య,ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య కేంద్రానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలు అధునాతన పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సారధ్యంలో ప్రజలకు నిత్యం వైద్యులు అందుబాటులో ఉండేలా , ఆసుపత్రిలో అవసరమైన అధునాతన పరికరాలు, అన్ని చికిత్సలకు కావలసిన మెషీన్స్ తీసుకొస్తున్నాం అని , ప్రజా ప్రభుత్వం లో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాధాన్యత ఇస్తున్నార న్నారు . వైద్య శాఖ సిబ్బంది ప్రజల్లో ఉంటూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని.మరిన్ని ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో , జిల్లా వైద్య అధికార,సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

## హై కోర్టు తీర్పును అమలు పరచాలి



దండేపల్లి, మార్చి 10(ప్రజాదర్బార్) :దండేపల్లి మండలం వెంకటాపూర్ మరియు వందుర్ గూడ గ్రామ పంచాయతీల విషయంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అధికారులు అమలు పరచాలని పిటిషనర్, గ్రామ పటేల్,ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ , గ్రామీణ అభివృద్ధి శాఖ, కమీషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులను కలసి వినతి పత్రాలను సమర్పించారు. హై కోర్టు తీర్పు విషయంలో తప్పకుండా త్వరలో తగిన చర్యలు చేపట్టి న్యాయం జరిగేవిధంగా చూస్తామని అధికారులు హామి ఇచ్చినట్లు ఆయన తెలిపినారు.ఆయన వెంట సామాజిక కార్యకర్త కుంర విఠల్ రావు, ఆత్రం రమేష్ ఉన్నారు.

## ఆర్డినరీ బస్సు సర్వీసులు ప్రారంభం

ప్రజాదర్బార్ న్యూస్/జనగామ రూరల్: భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారం,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఎట్టకేలకు పెంబర్తి గ్రామ సర్వీస్ రోడ్ నుండి బస్సు సౌకర్యం మంగళవారం నుండి ప్రారంభం అయ్యాయి.ఆర్డినరీ పల్లె వెలుగు బస్సులన్నీ కూడా సర్వీస్ రోడ్ మార్గం నుండి వెళ్లడానికి జనగామ డిపో మేనేజర్ స్వాతి సహకారం మరువలేనిదని గ్రామ సర్పంచ్ రేఖరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొలుసుల దుర్గాచలం,ఉప సర్పంచ్ కొండబోయిన రాజు,వార్డు సభ్యులు బండ ప్రభాకర్,భైరి కావేరి,పోలోజు అన్నపూర్ణ,మంద మణి,సంకటి కవిత,ఆవుల ప్రశాంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నిమ్మతి మహేందర్ రెడ్డి,సంకటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు...

చేవెళ్ల, మార్చి 09(ప్రజాదర్బార్ ): భార్యను గొంతు నులిమి హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ చేవెళ్లలోని ఒ౨××× అదనపు జిల్లా న్యాయస్థానం సోమవారం తీర్పు వెలువరించింది.షాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం టీఆర్ఎస్ కాలనీకి చెందిన వడ్డే రమేష్ (30)కు సుమారు పదేళ్ల క్రితం వడ్డే అనిత (28)తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.కుటుంబ విషయాలపై గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ వివాదాలు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. 2021 జూలై 12 రాత్రి సమయంలో అనిత తన మొబైల్ ఫోన్‌లో ఓ వ్యక్తితో మాట్లాడుతున్నట్లు గమనించిన రమేష్ ఆమెపై అక్రమ సంబంధం ఉందని అనుమానించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహానికి లోనైన రమేష్ తన చేతులతో భార్య గొంతు నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో బయటపడింది.ఈ ఘటనపై మృతురాలి తల్లి వడ్డే సుగుణమ్మ ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీస్



స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేశారు. కేసును విచారించిన చేవెళ్లలోని అదనపు జిల్లా న్యాయస్థానం నిందితుడు వడ్డే రమేష్‌ను దోషిగా తేల్చి జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించినట్లు పేర్కొన్నారు.

# జననేత నాగూర్లకి జన్మదిన వేడుకలు..

పరకాల ప్రజాదర్బార్ మార్చి10: పరకాల మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఫర్టిలైజర్ ఫస్టిసైడ్స్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదిన పురస్కరించుకొని పరకాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానము నందు ప్రత్యేక పూజ మరియు అర్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పరకాల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ రావు నవత బ్రదర్స్ షాప్ ఆవరణలో నాగూర్ల యువసేన మరియు ఆరే సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి బ్రెడ్డు, పండ్లు, జ్యూస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ కుంకుమేశ్వర దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ మా పరకాల ముద్దుబిడ్డ ప్రజా నాయకుడు రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు



తెలుపుతూ అన్నా అంటే ఆపదలో ఉన్నవారికి అండగా ఉండే నాయకుడు నాగుర్ల అని అలాంటి మంచి మనసున్న మహారాజు ఆయురారోగ్యాలతో ఆ దేవుని ఆశీస్సులతో మరెన్నో ఉన్నత స్థాయి పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఫర్టిలైజర్ యజమానులు వ్యాపారులు నాగూర్ల అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలి సబ్ కలెక్టర్



బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో అందరూ భాగస్వాములు కావాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టబోయే పనులు వాటి వివరాలను పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ ను తెలుసుకున్నారు. ఎల్లమ్మ కాలనీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు వీధి దీపాలు త్రాగనీరు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను రోడ్లపైన డ్రైనేజీ పైన పారేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ మన్నే రమేష్, ఉపసర్పంచ్ సునుగురు పెద్ద బసవయ్య, వార్డ్ మెంబర్ మహబూబ్, భరత్ కుమార్, సాయిలు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15వ తేదీలోగా రుణాలు చెల్లించాలి



నిజాంసాగర్(జుక్కల్) మార్చి 10, ప్రజాదర్బార్:స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు ఈనెల 15వ తేదీలోగా చెల్లించాలని డిఆర్ డిఓ ఎపిడి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకొని, చెల్లించని సంఘ సభ్యులు ఇంటింటికి వెళ్లి డిఆర్ డిఓ ఎపిడి విజయలక్ష్మి,జిల్లా బ్యాంకు లింకేజీ డీపీఎం రాజయ్య,ఐకెపి ఏపీఎం ప్రసన్న రాణి,గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ పటేల్ సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. రుణాలు చెల్లిస్తే తిరిగి రుణాలు పొందవచ్చని అన్నారు.ఈ సందర్భంగా డిఆర్ డిఓ ఎపిడి విజయలక్ష్మి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు మాఫీ కావని,రుణాలు తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.బకాయిలు చెల్లించి ఖాతాలను రెగ్యులర్ చేసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే వడ్డీ రాయితీ సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇందిరా మహిళా శక్తి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే వివిధ రకాల స్కీమ్స్ ద్వారా రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈనెల 15వ తేదీ లోపు బకాయిలు అన్ని క్లియర్ చేసుకొని, కొత్త రుణాలు తీసుకోవాలని సంఘాల సభ్యులకు సూచించారు.తర్వాత గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ బకాయిలు చెల్లించి తిరిగి రుణాలు పొందవచ్చా అన్నారు. సంఘాల సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఇంటి నిర్మాణానికి తీసుకున్న రుణాలు వాయిదాల ప్రకారం చెల్లించాలన్నారు. సభ్యులు వ్యాపారం అభివృద్ధి కి అవసరం ఉన్నవారు రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమం లో సీసీ లు సాయిలు,చీను, గ్రామపంచాయతీ కార్యదర్శి భారతి,కారోబార్ కృష్ణ,విఓ మాజీ అధ్యక్షురాలు సావిత్రి, లక్ష్మన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నరాయుని చెరువులో హైసింథ్ తొలగింపు పనులను పరిశీలన ఓల్డ్ ఆల్వాల్ రామాలయం వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు





అల్వాల్, మార్చి 10 (ప్రజాదర్బార్) : అల్వాల్ సర్కిల్ చిన్నరాయుని చెరువులో పెరిగిన హైసింథ్ మొక్కల తొలగింపు పనులను మంగళవారం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించారు. చెరువును పూర్తిగా శుభ్రం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ వెంకటేష్, ఎంటమాలజీ గణేష్, డోలి రమేష్, ప్రశాంత్, లింగారెడ్డి, శోభన్, రాజు తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఓల్డ్ అల్వాల్ రామాలయం జంక్షన్ వద్ద వాహనాలు అధిక వేగంతో వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలియజేయడంతో శాంతి శ్రీనివాస్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. స్థానిక ప్రజల భద్రత కోసం స్వంత ఖర్చుతో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ప్రశాంత్, సాయి, పులి, లింగారెడ్డి, లడ్డూ, డోలి రమేష్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల పిల్లలకు పెళ్లిళ్లు వల్ల కలిగే అనర్థాలు



మల్దకల్ మార్చి 10( ప్రజా దర్బార్ ):పాలవాయి గ్రామం లోనిస్థానిక ప్ర భుత్వ ఉన్నత పాఠ శాల నందు గ్రామ బాలల పరిరక్షణ సమితి వి సి పి ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించ బడిం ది. ఈ సందర్భంగా 18 సంవత్సరాల లోపు పిల్ల లకు పెళ్లిళ్లు చేయడం వల్ల కలిగే అనర్థాలు, బాల్య వివా హాల నిరోధం, మరియు పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరి రక్షణపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.సుజా త ఆంజనేయులు ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. వా రు మాట్లాడు తూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం చదువు ఎంతో ముఖ్యమని, బాల్య వివాహాలు సామా జిక నేర మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు. పిల్లల ఆరో గ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోషకాహారం అందిం చాలని ఈ సందర్భంగా నిపుణులు సూచించారు.పిల్లల హక్కులను కాపాడుతూ, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం మన అందరి బాధ్యత అని ఈ సదస్సు ద్వారా తెలియజేయడం జరిగింది.

## వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక



దండేపల్లి,మార్చి 10 (ప్రజా దర్బార్) : దండేపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం ఉదయం విద్యుత్ వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు లక్షెటిపేట ఎడిఈ ప్రభాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు తమకు సంబంధించిన విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ బిల్లులు మీటర్ సమస్యలు కొత్త కనెక్షన్లు తక్కువ వోల్టేజీ సమస్యలు వంటి అంశాలపై ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ వినియోదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ ఎరుకల నారాయణ,సభ్యులు టెక్నికల్ నిజామాబాద్ సలంద్ర రామకృష్ణ, చెర్ల సత్యనారాయణ, మద్రిపల్లి రాజ గౌడ్, మంచిర్యాల ఎస్ ఈ రాజన్న, డి ఈ కైసర్ పాల్గొననున్నట్లు ఆయన వివరించారు.

## బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

అడవిదేవులపల్లి మార్చి 10 మన సాక్షి: బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సూపర్వైజర్ నాగరాణి అన్నారు. దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల అడవిదేవులపల్లి మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామంలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ ఎక్కడా కూడా బాల్యవివాహాలు జరగకూడదని,దానివల్ల పిల్లల్లో నష్టాలు కలుగుతాయని,పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగరని,18 సంవత్సరాల నిండిన తర్వాత 21 సంవత్సరాలు లోపు పెళ్లి చేసుకోవచ్చని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. 18 సం. లలోపు బాల బాలికలు బాగా చదువుకోవాలని తెలియజేయడం జరిగింది.గ్రామంలో అక్రమ దత్తత పిల్లల అమ్మకాలు జరగకూడదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాతల మోతిలాల్,ఉప సర్పంచ్ పానుగోతు కమిలి,వార్డు మెంబర్స్, గ్రామ కార్యదర్శి రవి,విఓఎ వెంకటేశ్వర్లు ఫీల్డ్ అసిస్టెంట్ చిన్న, గ్రామ సిబ్బంది ఏఎన్ఎం కవిత, లక్ష్మణ్ అంగన్వాడీ టీచర్స్ శిరీష,ఆశా కళావతి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడులా పంపిణీ



అయిజ మార్చి 10 ( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండలం లో ఎబివిపి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అయిజ శాఖ వారి ్ బాలికల, బాలురు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల మార్చి 14వ తారీఖున నిర్వహించబోయే పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు, కాబట్టి ముందస్తుగా పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థి విద్యార్థులకు ఏబీవీపీ ఐజ శాఖ వారు ఎగ్జామ్ ప్యాడులను పంపిణీ చేశారు, అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ఐజ మండలంలో పదవ తరగతి రాసే ప్రతి విద్యార్థి పదో తరగతి ఫలితాలలో ఘన విజయం సాధించాలని, మన ఊరికి, మనకు బోధించిన విద్య గురువుకి, మనకు జన్మ నిచ్చిన తల్లిదండ్రులకు మంచి ఫలితాలు తీసుకొచ్చి మంచి పేరుని తీసుకురావాలని ఏబీవీపీ విద్యార్థి నాయకులు అన్నారు, అయిజ శాఖ ఏబీవీపీ జాయింట్ సెక్రెటరీ నరేష్ స్టేట్ కన్వీనర్ వెంకటేష్ కన్వీనర్ కళాశాల ఇంచార్జ్ శ్రీహరి విజయ్ రహీం మధు పరుశురాం రాఘవేంద్ర వినోద్ పవన్,

# పందిళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే

ప్రజా దర్బార్ చింతకాని మార్చ్ 10...(ప్రతినిధి) చింతకాని మండల పరిధిలోని పందిళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీజూ రామారావు, సర్పంచ్ వత్సవాయి పద్మ, కరెంట్ డిపార్ట్‌మెంట్ ఇజు నంబూరి రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పందిళ్లపల్లి గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ మరియు మాజీ గ్రాజ వత్సవాయి జానికిరాములు తమ సొంత ఖర్చులతో 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన ప్యాడ్లు, స్కేల్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలకు 25 కుర్చీలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని గ్రామ సర్పంచ్ ఆకాంక్షించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కు ఉపాధ్యాయులు అందరూ కలిసి శాలువాతో సత్కరించారు



ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ మేకల కల్పన,వార్డ్ సభ్యురాలు మేకల నాగమణి, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమం





చేవెళ్ల,మార్చి 10(ప్రజాదర్బార్ ):మండలంలోని మన్మర్రి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య, గ్రామ కార్యదర్శి శివకుమార్ పాల్గొని విద్యార్థులతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగించి స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 15 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, పారిశుధ్యం, ప్రభుత్వ భవనాల సంరక్షణ, రికార్డుల సమగ్ర నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, డిజిటల్ పాలన బలోపేతం వంటి అంశాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, వంటశాలలు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది దశరథ రెడ్డి,అంబర్ సింగ్, పరమేష్, సుదర్శన్, చంద్రయ్య,వెంకటమ్మ,శ్రీలత, చంద్రకళ,శ్యామలమ్మ, మల్లమ్మ, వెంకటయ్య, రాజలింగం పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ డి సరస్వతి జనార్ధన్



మద్దూరు: మున్సిపాలిటీ మార్చి 10( ప్రజా దర్బార్)(మద్దూరు): మున్సిపాలిటీ, కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మంగళవారం, మున్సిపల్ చైర్ పర్సన్ ఢిల్లీ కర్ సరస్వతి జనార్ధన్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మరియు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా, మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు బస్టాండ్ సమీపంలో శుద్ధమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా మద్దూర్ మున్సిపాలిటీలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు, ప్రజల కోసం చలివేంద్రాన్ని కొనసాగిస్తున్నామని, తెలిపారు, ప్రతి ఒక్కరూ ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని, కోరారు ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్ పర్సన్, ఢిల్లీ కర్ సరస్వతి జనార్ధన్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గుళ్ళ నరసింహ, అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఎండి యాసీన్, జంగం బాబు, అమర్ గడ్డ,ఎండి రియాజ్, బర్ల శివకుమార్, మహేందర్ రెడ్డి, జీడి ప్రకాష్, గణప చందు, రమేష్ నాయక్, కారోబార్ అంజి, పాల్గొన్నారు,

# సానాల అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి సహకారం --

## మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ కృతజ్ఞతలు

బోథ్, ప్రజాదర్బార్ మార్చ్10: సొనాల మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ప్రధాన రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ రోడ్డును మంజూరు చేసినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డినీ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుల శ్రీనివాస్‌ను ఆప్యాయంగా పలకరించి, “మా పాత మిత్రుడు శ్రీను... నీకు ఇంకా ఏం కావాలంటే చెప్పు, సహాయం చేస్తాను” అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ సొనాల మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరగా, దానికి సుమారు రూ. 75 లక్షల వ్యయంతో పనులు చేపట్టేందుకు మంత్రి వెంటనే అధికారులతో మాట్లాడారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ అభివృద్ధి



పనులకు సహకరించిన బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు కూడా తుల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. వారి సారథ్యంలో సొనాల మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శి

## జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ ఐలయ్య గౌడ్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 10, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ గూడవమ్మ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ మాట్లాడుతూ పూర్వం మన దేశంలో విద్యా అవకాశాలు లేని రోజున మహిళలకు విద్య అవసరమని భావించి విద్య పాపం కాదని కుల మత వర్గ విభేదాలు లేకుండా స్త్రీలకు పాఠశాల ఏర్పాటు చేసి భారతదేశంలో మొదటిసారిగా స్త్రీలకు విద్యను అందించిన మార్గదర్శి శ్రీమతి సావిత్రిబాయి పూలే అని అన్నారు వారి సేవలు మరువలేనివి మహారాష్ట్రలో కరువు ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడి సేవలందించారని అన్నారు మహిళల విద్య అవశ్యకత చాలా అవసరమని సమాజాన్ని మార్చే శక్తి విద్యతో జరుగుతుందని అన్నారు సావిత్రి జ్యోతిరావు పూలే అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి బ్రిటిష్ పరిపాలనలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సేవలందించారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే సావిత్రిబాయి ఆదర్శంగా మహిళలకు విద్యా పాఠశాలలు ప్రాధాన్యత కల్పిస్తున్నారని పాఠశాలలకు వెళ్లి బాలికలకు స్కూటీలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో,



మహిళలు అధికంగా పాల్గొని ఘనంగా సావిత్రిబాయి జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు వారు చిరస్మరణీయులు అని అన్నారు మహిళలు సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, మెదక్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దొంతి చంద్రబాబు,దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అమర్ బాబు, రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, మహిళా నాయకులు జై మంగ, సులోచన, లక్ష్మి,జయమ్మ,తదితరులు పాల్గొన్నారు,

# రైతు భరోసా నిధులను వెంటనే రైతులకు చెల్లించాలి న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ నాయకులు తండా సురేష్.




మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) మార్చి 10 (ప్రజాదర్బార్): రైతు భరోసా అందక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూరు డివిజన్ నాయకులు తండా సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో డెమోక్రసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బంగారి శీను వాసు. అధ్యక్షతన సిపిఐ (ఎంఎల్) తొర్రూరు న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తండా సురేష్. పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించాల్సిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో రైతు భరోసా వంటి పథకాలను ఆలస్యం చేయడం రైతులను మరింత కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో సుమారు తొమ్మిది వేల కోట్ల రూపాయల బాకీ తెచ్చి, ఆ నిధులను రైతులకు చెల్లించకుండా ఇతర అవసరాలకు మళ్లించడం తీవ్రంగా ఖండనీయమని ఆయన పేర్కొన్నారు. రైతుల కోసం తీసుకొచ్చిన నిధులను రైతులకు ఇవ్వకుండా వేరే కార్యక్రమాలకు వినియోగించడం రైతాంగాన్ని మోసం చేయడమేనని అని విమర్శించారు. ప్రస్తుతం రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్ ధరల పెరుగుదలతో భారీ ఖర్చులు భరిస్తున్నారని తెలిపారు. కానీ రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు అప్పుల బారిన పడుతున్నారని చెప్పారు. రైతులు పండించే ధాన్యం, పత్తి, మక్కజొన్న, మిర్చి తదితర పంటలకు ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కొన్ని పంటలకు మాత్రమే మద్దతు ధర ప్రకటించడం సరిపోదని, రైతులు పండించే అన్ని రకాల పంటలకు బోనస్‌తో కూడిన గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్న సమయంలో రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వాలు స్పష్టమైన వ్యవసాయ విధానాలను అమలు చేయాలని అన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులకు చెల్లించాలని, రైతు భరోసా పేరుతో తీసుకొచ్చిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం నిలిపివేయాలని, అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంగారి శీను వాసు, యాకయ్య, సుగుణ, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో సావిత్రీబాయి పూలే వర్ధంతి వేడుకలు



నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి10 నెక్కొండ పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈదునూరి ప్రభాకర్ ఏర్పాటు చేసిన సావిత్రీబాయి పూలే వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కోర్ కమిటీ సభ్యులు ఈదునూరి యాకయ్య హాజరై ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలో ఘనమైన నివాళర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. మాట్లాడుతు ఒక మహిళ తన ఇంటి గడప దాటిన అడుగు వెనుక ఒక మహా యుద్ధమే ఉందని, సావిత్రిబాయి పూలేకు ఒకవైపు జనం, విసిరే రాళ్లు మరొకవైపు వంటి నిండా పేడా, బురదతో ఆమె ప్రయాణాన్ని ఎక్కడ ఆపకుండా బ్యాగులో దాచుకున్న మరో చీరతో బడినే గుడిగా భావించి బట్టలు మార్చుకున్న గొప్ప వీరవనిత అని అన్నారు. సావిత్రీబాయి భరించిన అవమానాలె కోట్లాదిమంది ధైర్యానికి పునాది అయిందని, భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత కవి మందుల పరమాత్మ, అంబేద్కర్ సంఘం నాయకులు ఇటికాల సంజీవ, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత గడ్డం రమేష్, కాన్మర్తి శ్రీనివాస్, గంధం ఏకాంబరం, వల్లందాసు మంజుల, అకౌంటెంట్ శ్వేత, కంప్యూటర్ ఆపరేటర్ ఈదునూరి శ్రీనివాస్, విఓఎ కవిత, గ్రామ సంఘం అధ్యక్షురాలు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యత - ఎం ఎం సి కమిషనర్

నాచారం, మార్చి 10 (ప్రజాదర్బార్ ) పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యత అని మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా చెరువుల పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని మంగళవారం కాప్రా సర్కిల్ కాప్రా డివిజన్ కాపుల చెరువు పరిసరాల్లోని చెత్తాచెదారం పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి మరియు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.శ్రీ నిధి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది, ఎంతమాలజీ విభాగపు సిబ్బంది దాదాపు 125మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేషన్ కమిషనర్ నీటి వనరులను చెరువుల పరిశుభ్రత మన ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డి. ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి సానిటరీ సూపర్వైజర్ ఇంజనీరింగ్ విభాగము ఈ ఈ, మరియు డి ఈ డి. ఈ., టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, యు బి డి విభాగం, లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని,పిచ్చి మొక్కలను పొదలను తొలగించి శుభ్రం చేశారు.



## ఇన్ స్టెంట్ డోమాస్టిక్ హెల్ప్ యాప్ తో పది నిముషాలలో ఇల్లు శుభ్రం

### - పని మనిషి, వంట మనిషి రాకున్నా యిబ్బంది లేదు-10 నిముషాలలో ఇంటి పనులు చక, చక..



కొత్తూరు, మార్చి 10 (ప్రజా దర్బార్): డబ్బు కన్నా సమయానికీ, సౌలభ్యానికీ విలువనిచ్చే పట్టణ, నగర జీవితాల్లో మొబైల్ యాప్‌లు ఓ భాగమైపోయాయి. ఇప్పటిదాకా రకరకాల యాప్‌లు చూశాం.డబ్బు కన్నా సమయానికీ, సౌలభ్యానికీ విలువనిచ్చే పట్టణ, నగర జీవితాల్లో మొబైల్ యాప్‌లు ఓ భాగమైపోయాయి. ఇప్పటిదాకా రకరకాల యాప్‌లు చూశాం. ఇల్లూడ్చి, గిన్నెలను కడిగిపెట్టే మెయిడ్ సేవలను... బుక్ చేసిన పది నిమిషాల్లోనే అందించే యాప్స్... లేటెస్ట్ ట్రెండ్.పొద్దున్నే పని మనిషి ఫోన్ నుంచి వాట్సాప్ వాయిస్ మెసేజ్ "ఒంట్లో అస్సలు బాగో లేదమ్మా. ఈ రోజు రాలేను". వెంటనే ఆందోళన మొదలైంది. పిల్లల ఆటలతో దుమ్ముగా వున్నగదులూ. కిచెన్ సింక్‌లో పేరుకుపోయిన వంట పాత్రలూ, ఎంగిలి ప్లేట్లూ చూస్తుంటే నీరసం ముంచుకొచ్చింది. అనలే ఈ రోజు అతిథులు కూడా వస్తున్నారు.నగరంలోని ఓ అపార్ట్‌మెంట్ ఫ్లాట్లో నివసిస్తున్న ఆమెకు పరిష్కారం సులువుగానే దొరికింది. ఓ యాప్ ఇన్‌స్టాల్ చేసుకుని సర్వీస్ ఆర్డర్ చేసింది. పావుగంటలోనే కాలింగ్ బెల్ మోగింది. పింక్ రంగు యూనిఫామ్ ధరించిన ఓ మహిళ వచ్చి పనులన్నీ చకచకా చక్కబెట్టేసింది. కూరగాయలు, ఆకుకూరలూ శుభ్రంగా కడిగి ముక్కలుగా తరిగిపెట్టింది. రెండు గంటల శ్రమకు రూ. 200 తీసుకుని వెళ్లింది. ఇప్పుడు పని మనిషి సెలవు పెట్టినప్పుడల్లా ఒకప్పటిలాగా గాభరా పడటంలేదు. 'ఇన్‌స్టెంట్ డొమెస్టిక్ హెల్ప్' యాప్‌లో హెల్పర్‌ను బుక్ చేస్తూ నిశ్చింతగా ఉంటోంది. ప్రస్తుతం ఆయా నగరాల్లోని అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఈ తరహా ఇన్‌స్టెంట్ యాప్ సేవల జోరు ఊపందుకుంటోంది.

శిక్షణతో నాణ్యమైన సేవలు...

సత్వర ప్రయాణానికి ఊబర్, ఓలా, ర్యాపిడో... నచ్చిన ఆహార డెలివరీకి స్విగ్గీ, జొమాటో... వేగవంతమైన ట్రావెల్ బుకింగ్‌కు మేక్ మై ట్రిప్, గోఇబిబో... నిమిషాల్లో ఇంటికి సరుకులు అందించే బ్లింకిట్, బిగ్‌బాస్కెట్, ఇన్ స్టామార్ట్... ఇంటివద్దనే తక్షణ సెలూన్ సర్వీసులకు యస్‌మేడమ్, అర్బన్ క్లాప్... ఇవన్నీ చాలామందికి తెలిసినవే. ఆర్డర్ పెట్టిన పది నిమిషాల్లోనే వచ్చి ఇంటి క్లీనింగ్ పనులు చేసిపెట్టే మెయిడ్స్‌ను సరఫరా చేసే యాప్స్ కూడా వచ్చేశాయి. వాటిలో శ్నాబిట్ , ప్రోన్టో, అర్బన్ క్లాప్స్ ఇన్‌స్టా హెల్ప్, బ్రూమీస్ లాంటి స్టార్టప్స్ బెంగళూరు, డిల్లీ, ముంబయి, పుణె లాంటి నగరాల్లో ఇప్పటికే ప్రాచుర్యం పొందాయి. హైదరాబాద్ లాంటి చోట్ల ఈ యాప్‌ల వినియోగం విస్తరిస్తోంది.ఇల్లు ఊడ్చి, తుడవటానికైనా, వాడిన వంట పాత్రలు శుభ్రపరచడానికైనా, గుట్టలుగా పడివున్న దుస్తులు వార్డ్‌రోబ్‌లో పద్ధతిగా సర్దడానికైనా, వంటలో సాయం చేయడానికైనా మేమున్నామంటున్నాయి. ఇన్‌స్టెంట్ మెయిడ్ సర్వీసులు. గిగ్ వర్కర్స్ నెట్‌వర్క్ ద్వారా ఈ స్టార్టప్ కంపెనీలు పనిచేస్తాయి. ఊబర్, ఓలాల్లాంటి వేదికలు క్యాబ్ డ్రైవర్లను ఎంపిక చేసుకున్నట్లే... ఈ కంపెనీలు తమ మొబైల్ యాప్స్‌లో జాబ్ రిక్వెస్టులను స్వీకరించి, మెయిడ్స్ నేపథ్య వివరాలను వెరిఫికేషన్ చేస్తాయి.తర్వాత వారికి ప్రాథమికంగా శిక్షణను అందిస్తాయి. మెయిడ్ సర్వీసులకు ఆసక్తి చూపేది అత్యధికంగా మహిళలే.



ఫుల్ డే వర్క్ (మొత్తం 8 గంటలు) కోసం ఒక్కో మహిళకు రూ. 22 వేల నుంచి రూ.30 వేల వరకూ నెల వేతనం ఇస్తున్నారు. అదే రోజుకు 2 గంటలు మాత్రం పనిచేస్తే నెలకు రూ.10 వేలు అందించే పద్ధతీ ఉంది. హెల్త్ ఇన్సూరెన్స్, బోనస్ లాంటి సదుపాయాలూ అందిస్తారు. యూనిఫామ్‌ను ధరించడం వల్ల కంపెనీ ప్రతినిధులుగా గుర్తిం పు, వినియోగదారుల పరంగా గౌరవం లభిస్తాయి.ఆర్డర్లు పెరుగుతున్నాయి.2025 ఆగస్టులో లక్ష ఆర్డర్లు వచ్చిన 'శ్నాబిట్'... అక్టోబరులో 3 లక్షలతో, 2026 ఫిబ్రవరిలో 8.5 లక్షలతో జోరుమీదుంది.2025 మార్చిలో ఆరంభమైన 'అర్బన్ కంపెనీ'కి చెందిన ఇన్‌స్టాహెల్ప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజూ 50 వేల బుకింగ్స్‌తో దూసుకువెళ్తోంది. రానున్న కాలంలో మరింత ఊపందు కోను న్నట్లు ఈ గణాంకాల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతానికి తక్కువ రుసుములకే మెయిడ్ సేవలు నాణ్యమైన రీతిలో, సులభంగా అందుబాటులోకి రావడంతో నగరవాసులు ఈ సేవల పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు!

## ప్రజల ఆరోగ్యానికి అండ సీఎం సహాయ నిధి

### - బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు- దాదాపు రూ.8,25,000/- ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాల అందజేత,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,10, చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు రూ.8,25,000/- రూపాయలను మంజూరు చేయించగా మంగళవారం ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్ సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుం నగర్‌కు చెందిన లబ్ధిదారులు బేబీ సిద్రా మహేక్ తండ్రి మహమ్మద్ షకీల్ మంజూరు : రూ.6.00 (ఆరు లక్షలు) 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం రాజీవ్ గృహకల్ప కు చెందిన లబ్ధిదారులు కొలు పూరి సాయి గిరిజ తండ్రి కె.రమేష్ రాజు...మంజూరు : రూ.1.50 (లక్ష యాభై వేల రూపాయలు) 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన లబ్ధిదారులు బాణాల ప్రమీల భర్త ప్రమీల రాం కుమార్.... మంజూరు: రూ.75,000/




– ( డెబ్బై ఐదు వేల రూపాయలు) ఈ కార్యక్రమంలో, మాజీ కార్పొరేటర్లు జగన్, సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వేణు యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నల్ల వేణు, ముంతాజ్‌అలీ గుబ్బల లక్ష్మీనారాయణ, కిషోర్ చారి, సదానంద్ చారి, మహమ్మద్ ఆజం, మెట్ల శ్రీను, బొంబాయి శ్రీను, ఎండి. నసీరుద్దీన్, నాగరాజు, కళ్యం శ్రీనివాస్, విజయ్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, రమణా రెడ్డి, వెంకటేష్, రాకేష్ జలిగం, నర్సింహా రెడ్డి, జయం చారి మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు -- గుడుంబా దందాపై అధికారుల మౌనమా?

### దౌలత్ నగర్ ఘటనతో గ్రామాల్లో మద్యం సమస్యపై ఆందోళన

### అధికారుల జోక్యం కోరుతున్న గ్రామస్థులు..మద్యపాన రహిత గ్రామంగా ప్రకటించాలని డిమాండ్

పర్వతగిరి ప్రజాదర్బార్ మార్చి10: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో చోటుచేసుకున్న ఒక ఘటన గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం సమస్యపై మరోసారి చర్చకు దారి తీసింది. గ్రామానికి చెందిన నాలుగో వార్డు సభ్యుడు మద్యం మత్తులో ఆర్ ఈ బి రోడ్డుపై పడిపోవడం స్థానికంగా కలకలం రేపింది. రోడ్డుపై పడివున్న అతడిని గమనించిన గ్రామస్థులు పక్కకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సంఘటనతో గ్రామాల్లో మద్యం వినియోగం పెరుగుతున్న పరిస్థితిపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం ముఖ్యంగా దౌలత్ నగర్ గ్రామంలోని బెల్ట్ షాపులు పరిసర ప్రాంతాల్లోని చెరువు కొమ్ము తండా, ఇస్లావత్ తండా, టూక్య తండా, ఏబి తండా ప్రాంతాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా గుడుంబా తయారీ మరియు విక్రయాలు కూడా కొనసాగుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు.గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు కొనసాగుతున్న పరిస్థితిపై ప్రజలు పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖల చర్యలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అక్రమ మద్యం దందా ఎలా కొనసాగుతోంది? గుడుంబా తయారీని అరికట్టేందుకు చర్యలు ఎందుకు కనిపించడం లేదు? బెల్ట్ షాపులపై ప్రతి రోజు తనిఖీలు జరుగుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో పెరుగుతున్న మద్యం వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మహిళలు, గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువత మరియు



కార్మిక వర్గం మద్యం బారిన పడుతున్న పరిస్థితి గ్రామ సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో జరుగుతున్న అక్రమ మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టి, బెల్ట్ షాపులు మరియు గుడుంబా తయారీపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే దౌలత్ నగర్ గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా అధికారికంగా ప్రకటించి కఠిన చర్యలు అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో శాంతి, కుటుంబాల సంక్షేమం దృష్ట్యా అక్రమ మద్యం దందాను పూర్తిగా అరికట్టాలని ప్రజలు, స్థానిక యూత్ అసోసియేషన్, మహిళా సంఘాల ముఖ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్టేషనరీ కిట్ల పంపిణీ



పటాన్ చెరు, మార్చి 10, (ప్రజాదర్బార్): తన నిరంతర దాతృత్వ కార్యక్రమాలు, సమాజాభివృద్ధికి నిబద్ధతలో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇటీవల రుద్రారంలోని ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లను పంపిణీ చేసింది. గీతం విద్యార్థులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల అభ్యాసకుల విద్యా ప్రయాణానికి మద్దతు ఇవ్వడం, విద్యపై వారి ఆసక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా విద్యార్థులు వారికి అవసరమైన స్టేషనరీ సెట్లతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్ మార్గదర్శనం, పర్యవేక్షణలో 2013 నుంచి సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లు, ఇతరత్రా విద్యా సహాయం చేస్తున్నారు. ఈ కిట్లను అందుకున్న పాఠశాల బాలలు ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ, ఫోటోలకు పోజులిచ్చారు. గీతం, అందులోని విద్యార్థులు ప్రదర్శించిన దాతృత్వం, సామాజిక బాధ్యతను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందించారు. వీడీసీ కోచ్ పార్థసారథి, ఇతర విద్యార్థి వాలంటీర్లతో కలిసి ఈ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా, తన చుట్టుపక్కల సమాజాలలో విద్యను పెంపొందించడానికి, బాలల మనస్సులను శక్తివంతం చేయడానికి గీతం తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూనే ఉంది

## లారీ ఇవ్వమని అడిగితే బెదిరిస్తున్న మహావీర్ ఫైనాన్స్ సిబ్బంది

### -ఆవేదన వ్యక్తం చేసిన బాధిత లారీ ఓనర్ దంపతులు సరిత రామచంద్రం

హైదరాబాద్, మార్చి 10 (ప్రజా దర్బార్) : బాకీ ఉన్న ఫైనాన్స్ డబ్బులు కట్టి తమ లారీ నెంబర్ టీఎస్ 02 యూసీ 6066 లారీని విడిపించి తీసుకెళ్లేందు మహావీర్ ఫైనాన్స్ కరీంనగర్ బ్రాంచ్ కు వెళ్ళగా అక్కడ సిబ్బంది బకాయి డబ్బులు తీసుకోకపోగా దురుసుగా మాట్లాడుతూ బాధిత లారీ ఓనర్ దంపతులు సరిత–రామచంద్రం లను బెదిరింపులకు గురి చేశారాని జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముస్తఫా అంబేద్కర్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ మెహబూబ్ భాష తోకలసి ఆయన మాట్లాడుతూ మహావీర్ ఫైనాన్స్ సిబ్బంది గతంలో తన వాహనాన్ని లారీ ఓనర్ కి చెప్పకుండా, ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా దొంగతనంగా లారీ ఎత్తుకుపోయారని ఆరోపించారు. తాము చాలా రోజులు వెతకగా 6 నెలల తర్వాత మహావీర్ ఫైనాన్స్ వాళ్ళు తీసుకువెళ్లారని తెలిసిందన్నారు. డబ్బులు కడతాం మా వాహనం మాకు ఇవ్వండని చెప్పినా సరే ఇవ్వకుండా మానసికంగా వేధించారాని ఆరోపించారు.

మంగళవారం లారీ ఓనర్ రామచంద్రం వెళ్లి లారీ ఇవ్వాలని అడిగితే నీకు జీవితమే లేకుండా చేస్తాను, ఒక్క రూపాయి కూడా పుట్టకుండా చేస్తానని ఫైనాన్స్ వారు భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మా పరువు పోయే విధంగా చేస్తే తాము చచ్చిపోవాల్సి వస్తుందని అంటే, చచ్చిపో మాకు ఇబ్బందేమీ లేదు మీపైన ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడం జరిగిందని, ఆ ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకుంటాం అని భయభ్రాంతులను గురి చేశారని ఆరోపించారు. తమ లారీ తమకు ఇవ్వండని, అర్జీ పెట్టుకున్నప్పటికీ మహావీర్ ఫైనాన్స్ సిబ్బంది




అర్జీని తిరస్కరించారని అన్నారు. లారీ ఓనర్లతో ఏం మాట్లాడినా తెలియకూడదని ఫైనాన్స్ ఆఫీసులో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయకుండా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 10, ప్రజా దర్బార్: నిజాంసాగర్ మండలం మల్లూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ఎంఈఓ తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎంఈఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పట్టుదల ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు.ఈనెల 14వ తేదీన జరుగనున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సీనియర్ల పట్ల ఉన్న అనుబంధాన్ని విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా తెలిపారు.బ్రహ్మన్ పల్లి గ్రామ వాస్తవ్యులు మన కోసం మనం వ్యవస్థాపకులు పట్లోల కిషోర్ కుమార్ పదవ తరగతి విద్యార్థులకు పంపించిన పరీక్ష ప్యాడులు,పెన్నులతో పాటు పరీక్ష సామాగ్రిని ఎంఈఓ తిరుపతి రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసినందుకు మనకోసం మనం వ్యవస్థాపకులు పట్లోల్ల కిషోర్ కుమార్ కు ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి..

కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 10 సింగరేణి మండలం లోని గుట్టు కింద గుంపు గ్రామ పంచాయతీ లో ఉన్న కొండను కొందరు వ్యక్తులు మట్టి మాఫియా అక్రమంగా తవ్వుతూ, ప్రకృతి సంపదను దోచుకుంటున్నారని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి మండల తహసీల్దార్ కి మంగళవారం మట్టి మాఫియా పై వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కొండను తవ్వి, ఒక్కో ట్రక్కు మట్టిని సుమారు 800 నుండి 1000 రూపాయల చొప్పున విక్రయిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణం దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.పర్యావరణ పరిరక్షణ చట్టం–1986, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం–1957, తెలంగాణ వాల్టా చట్టాల ప్రకారం ఇది నేరమని వారు గుర్తు చేశారు. తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరేష్ నాయక్, నాగరాజు నాయక్, రవి పోరాట సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

## - మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్

మల్కాజిగిరి, మార్చి 9,(ప్రజాదర్బార్): పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపిం చాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన, అధికారులతో కలిసి ఆనంద్ బాగ్ చౌరస్తాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్స్ వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అది మీ బాధ్యత అన్నారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ వారీగా ఆ ప్రాంతంలో బహిరంగంగా చెత్త వచ్చినట్లయితే అందుకు స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లదే పూర్తి భద్రత అని తెలిపారు. ఆ ప్రాంతంలో చెత్త కుప్పలు ఉన్నట్లయితే మీ పని తీరు బాగోలేదని అర్థం అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో ఉన్నటువంటి 74 వార్డులలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణలో "అనుసంధానం చేయని ఇండ్లను గుర్తించుట, స్వచ్ఛ ఆటో టి ప్పర్లకు అనుసంధానం చేయుట" కార్యక్ర మంలో భాగంగా ఈరోజు ఆనంద్ బాగ్ చౌరస్తాలో పర్యటన చేశామని చెప్పారు. నేటి నుండి ప్రతీ ఇంటి యజమాని తన ఇంటిలో ని కిరాయిదారులు చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని, అందుకు కిరాయి దారులతో మాట్లాడాలని ఎస్ ఎఫ్ ఏ లకు సూచించారు. కిరాయిదారుడు చెత్త ఇవ్వకుండా రోడ్లపై బహిరంగ ప్రదేశాలలో వేసినట్లయితే ఇంటి యాజమానికి జరిమా నా విధించాలని సూచించారు.ముఖ్యంగా ఇతర ప్రాంతాలు, రాష్ట్రల నుండి వచ్చిన వారు తమ ఇంటిలోని చెత్తను ఎక్కడ వేయాలో తెలియక, డబ్బులు ఇవ్వలేక, వారు అనేక ప్రాంతాలలో రాత్రి సమయంలో బహిరంగంగా చెత్త వేయుచున్నారని,దీంతో నగరం మరింత అపరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. కిరాయిదారు రోడ్లపై చెత్త వేస్తే ఇంటి యజమానికి జరిమానా విధించాలనే కొత్త కార్య క్రమాన్ని తీసుకున్నామని మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ తెలిపారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ వారు ప్రతి రోజు నిరుపయోగ వస్తువులు ఇంటి యజమానిని అడిగి మరీ సేకరించాలని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.




అవసరమైన ప్రాంతాలలో రెసిడెన్షియల్ సంక్షేమ సంఘాల వారి నుండి తమ కాలనీలోని వస్తువులను సేకరించాలని తెలిపారు. ఎస్ఎఫ్ఏలు పారిశుద్ధ పనులలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రజలు ఆన్లైన్ కంప్లైంట్ ల ద్వారా ఫిర్యా దులు చేసినట్లయితే ఒక గంట లోపలే వాటిని పరిష్కరిం చాలని, లేనిచో ఎస్ఎఫ్ఏ లకు, సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మల్కాజిగిరి, మౌలాలి లో ఎలక్ట్రికల్ పోల్స్ అనేక ప్రాంతాలలో రోడ్లపై విచ్చలవిడిగా కనిపిస్తు ఆ ప్రాంతమంతా అపరిశుభ్ర వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని, వాహనదారుల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకు సంబంధిత అధికారులు ఒక క్రమ పద్ధతిలో డెసిగ్నేటెడ్ ప్రాంతాలలో మాత్రమే భద్రపరుచుకోవాలని తెలిపారు. ప్రతి రోజు కూడా గ్రీన్ వేస్ట్ తొలగించుటకు ఒక ప్రత్యేక వాహనాన్ని సర్కిల్ కు ఏర్పాటు చేసినట్లు గ్రీన్ వేస్ట్ తొలగించుటకు మున్సి పల్ సిబ్బంది సేవలను వినియోగించుకోవా లని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదే విధంగా మల్కాజిగిరిలోని కాలనీలలో పర్యటించినప్పుడు మెట్రో వాటర్ వర్క్స్ అండ్ శివరేజ్ బోర్డు వారు డిసిల్టేషన్ చేసినటువంటి మట్టి కుప్పలు విపరీతంగా కనిపిం చున్నాయని వాటిని వెంటనే తొలగించాలని, కింది స్థాయి అధికారులు పనివారీ నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతుందని ప్రజల నుంచి ఆన్లైన్లో ద్వారా అనేక ఫిర్యాదు లు వస్తున్నా యని తెలిపారు.సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తొలగించే వరకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ సూచించారు. ఈ కార్య క్రమంలో రఘు ప్రసాద్ ఏసీ శానిటేషన్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, మహే శ్వర్ డిఈఈ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ), చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్, నర్సిం గ్ రావు ఎస్ జే, గిరి, ఎల్లయ్య, చిట్టి బాబు, రాములు, అలీ నవాజ్, వసంత, లక్ష్మీ బాయ్, స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పశు సంరక్షణ ప్రతీ ఒక్కరి భాద్యత

### మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమావెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి

కోదాడ,మార్చి10(ప్రజాదర్బార్): కోదాడ పట్టణం ప్రాంతీయ పశు వైద్యశాలలో సామూహిక గాలికుంటు వ్యాధి నివారణకి ఉచిత టీకా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ యెర్నేనికుసుమవెంకటరత్నం బాబు,వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పశువుల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాల లో ఏర్పాటు చేసి ప్రారంభింపజేయడం సంతోషకరం అన్నారు. జిల్లాలోనే విస్తృత సేవలు అందిస్తున్న కోదాడ పట్టణంలోని పశుపోషకులందరూ,చికిత్స కన్నా నివారణ మేలన్న సామెత గుర్తెరిగి తమ పశువులన్నింటికీ టీకాలు వేయించుకొని ప్రాణాంతక గాలికుంటు వ్యాధి మహమ్మారి నుండి తమ పశువులను కాపాడుకోవాలని సూచించారు.అనంతరం ముఖ్య అతిధి జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా బోడేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పశుపోషకులకు అత్యంత ఆర్థిక నష్టం కలిగించే గాలికుంటు వ్యాధి మహమ్మారిని దేశం నుండి శాశ్వతంగా పారదోలడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుకు వెనకాడకుండా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతీ ఆరుమాసాలకోసారి గాలికుంటు వ్యాధి నివారణకు టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎనిమిదవ విడతలో మన వద్ద ఉన్న అన్ని పశువుల వివరాలు అంతర్జాలం ద్వారా



గుర్తించడానికి ప్రతీ పశువుకి మనుష్యుల ఆధార్ సంఖ్య మాదిరి ఒక గుర్తింపు సంఖ్యను చెవిపోగుల ద్వారా వేయించి ఆ వివరాలను,భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన భారత్ పశుదాన్ అప్ ద్వారా ప్రతిరోజూ పురోగతిని అంతర్జాలం ద్వారా నివేదించడం జరుగుతుందని అన్నారు.సిబ్బంది టీకాలు వేయడానికి వార్డుల వారీగా ఇంటింటికీ తిరిగి టీకాలు వేస్తారని,టీకా ఉదయం వేళల్లోనే వేయించాలని, టీకా వేయడంతో పాటు చెవిపోగులుగా ఊడిపోయిన పశువులకు మరియు కొత్తగా జనించిన దూడలకు చెవిపోగులు మరలా వేయించి, వాటిపోటోలు తీసుకోవడానికి సిబ్బందికి సహకరించాల్సినదిగా సూచించారు.టీకా ప్రారంభోత్సవ కార్యక్రమములో స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి పెంటయ్య, కాపుగల్లు పశువైద్యాధికారి డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ, కర్ణ, సాగర్ పాల్గొన్నారు.

# కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి.

### సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న.




మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (ప్రజాదర్బార్):: కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం సి ఐ టీ యు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వ్యవసాయం మార్కెట్ సెంటర్ దర్న నిర్వహించడం జరిగింది ఈ ఈ ధర్నాను ఉద్దేశించి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ మహిళలకు కానుకగా గ్యాస్ ధర లు భారీగా పెంచడం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం సిగ్గుచేటని ఎద్దేవ చేశారూ. పచ్చిమాసియా యుద్ధ ప్రభావం వంటింటి పై పడింది. అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ ధర లు ఒక్కసారిగా పెరగడంతో కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగ ఎల్పిజి గ్యాస్ 60 రూపాయలు ధరలను పెంచింది కమర్షి యల్ సిలిండర్ పై 115 ధర పెంచింది ఇది రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రవాణా ఖర్చులను బట్టి మారనుంది ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో గ్యాస్ ధరలు పెంపు గృహ బడ్జెట్ పై మరింత ఒత్తిడి పెన్ంచ ను ంది కమర్షియల్ సిలిండర్ ల వలన చిన్న చిన్న హోటల్లు క్యాటరింగ్ సంస్థలు టిఫిన్ సెంటర్లు గ్యాస్ను వినియోగించే చిన్న చిన్న వ్యాపారులు ఒత్తిడిని ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు వెంటనే గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ యాకన్న బాలు మాలి రాణి శాంతి రాజు వెంకటేష్ లాలి బద్రి మంగ నవీను పద్మ జ్యోతి పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ సంతోష్




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 10 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అచ్చంపేట మున్సిపాలిటీలోసమర్థవంతంగా అమలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మున్సిపల్ శాఖ అధికారులు ఆదేశించారు.మంగళవారం అచ్చంపేట పట్టణంలోని 3వ వార్డు హిందూ స్మశాన వాటికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన శ్మశానంలో ముళ్లచెట్ల తొలగింపు, పరిశుభ్రత కార్యక్రమాలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పరిశీలించారు.స్మశాన వాటికలోని ముళ్ల కంప చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, దహన సంస్కారాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా దారి వసతులను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు వివిధ శాఖలకు సంబంధించిన పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పరిసరాల ప రిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టిపూర్తిచేయాలని ఆదేశించారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి–పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట మున్సిపల్ చైర్మెన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్డిఓ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ మురళి, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు .

## శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



అల్వాల్, మార్చి 10 (ప్రజాదర్బార్) : అల్వాల్ సర్కిల్ ఓల్డ్ అల్వాల్ లోనిశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ మరియు అధ్యయనోత్సవ ఆహ్వాన పత్రికను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆవె మాట్లాడుతూ ఓల్డ్ అల్వాల్లో అతి పురాతమైన సీతారామచంద్రస్వామి భక్తుల కొంగు బంగార మై భక్తుల కోరికలను తీరుస్తూ స్వామి కృప వల్ల అల్వాల్ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ నెల 27 వ తేదీ శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని తిరుకళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పరందామ సంజీవరావు రంగారావు, చంద్ర ప్రకాష్ రావు, తిరుపతిరావు, సీతారామరావు, స్థానిక నాయకులు లింగారెడ్డి, అరుణ్, ప్రశాంత్, రాజేందర్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ాచారం, మార్చి 10( ప్రజాదర్బార్ ) ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ఎంటి నగర్ డివిజన్ సాయి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హాజరయ్యారు. సుమారు 70 మంది మహిళలకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సన్మానం చేయడం జరిగింది మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మహిళలకు జ్ఞాపికగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. కాలనీ అధ్యక్షులు రావూఫ్ సార్, శ్రీనివాస్, మధు, స్వామి, రాజు , వెలన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి

## సబ్బండ వర్గాల స్త్రీల విద్యాభివృద్ధికి మూలం - సావిత్రిబాయి పూలే - స్త్రీలు మనువాద బానిసత్వాన్ని తిరస్కరించొద్దనే - కట్టుకథలతో పురాణాల్లో బ్రాహ్మణ మహిళల ప్రస్తావనమనువాద సంకెళ్ళను బద్దలు కొట్టి - మహిళ విద్యకు బాటలు వేసింది

మక్తల్ మార్చి 10 ప్రజా దర్బార్ మక్తల్ స్థానిక మక్తల్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... సామాజిక సంస్కరణ వాది సావిత్రి బాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలో జన్మించి, బాలికల,మహిళల విద్య కోసం భర్త జ్యోతిబాపూలేతో కలిసి 1848 లో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కిందన్నారు.పురాణాల్లోనీ బ్రాహ్మణుల కట్టుకథలకు పుట్టిన విషపు పుత్రికలను అసలైన విద్య,తాత్విక పండితులుగా కొలుస్తుండటం అది కచ్చితంగా కళ్ళుండి నిజాన్ని చూడలేని గుడ్డి తనవే అవుతుందన్నారు. ఆనాడు మహిళలతో పాటు విద్య నిషేధాన్ని ఎదుర్కొంటూన్న దళితులు మరియు పీడిత వర్గాల వారికి సైతం విద్యానందించి సబ్బండ వర్గాల క్రాంతిజ్యోతిగా కీర్తి గడించిందన్నారు. మహిళలను వంటింటి కుందేలుగా,లైంగిక వాంఛలు తీర్చే వస్తువులుగా చూసిన దుర్మార్గ మనువాద సంకెళ్ళను బద్దలు కొడుతూ 1848 నుండి 52 పుణే ప్రాంతంలో అనేక బడులను నిర్వహించి,వేలాది మంది బాలికల బతుకుల్లో వెలుగులు నింపిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ మహాత్మ పూలే సావిత్రిబాయి పూలే వారసత్వ స్ఫూర్తితో రాజ్యాంగంలో మహిళలకు హక్కులు కల్పించాడని, ఆ క్రమంలోనే స్త్రీలకు ప్రత్యేక హక్కులను కల్పించే హిందూ కోడి బిల్లు ఓడిపోతే తన మంత్రి పదవికి రాజీనామా చేసినా మహనీయుడు గొప్ప స్త్రీవాది అంబేద్కరన్నారు. సావిత్రి బాయి పూలే తన భర్త జ్యోతిబా పూలే మరణాంతరం 1875లో స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ద్వారా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడం,వితంతు మహిళలకు ఆశ్రయ గృహాల కల్పన,1868లో కులాంతర వివాహాలు జరిపించడం,1877 లో కరువు బారిన పడ్డ జనాన్ని రక్షించడం మొదలగు ఎన్నో సామాజిక సంస్కరణ పోరాటాలను కొనసాగించిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలేనన్నారు. చివరికి ప్రాణం పోయేంతవరకూ సమాజ సేవలో ఉంటూనే ప్లేగు వ్యాధి సోకిన ఒక వ్యక్తికి సపర్యలు చేస్తూ వ్యాధి సోకి 1897 మార్చి10 మరణించిన గొప్ప మానవతా వాదిగా మనందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు.... ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్,5వవార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వెంకటేష్,దళిత ప్రజా సంఘాల నాయకులు జీర్గల్ నగేష్, బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య,కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు విజయ్ కుమార్, లింగన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోర్ల నర్సింలు, డీఎస్పీ నాయకులు తిమ్మరాజు, కర్రెం లింగప్ప, డ్రైవర్ అంజప్ప,పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ సహాయ కార్యదర్శి,కోశాధికారి రవికుమార్, త్రిమూర్తి, అంబేద్కర్ యువజన సంఘం ఉప్పరపల్లి అధ్యక్షులు బాలకృష్ణయ్య, స్వేరో జగ్గలి రవికుమార్




,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోర్ల నరేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రెమ్ స్వామి,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బ్యాగరి శ్రీహరి,తల్వార్ నరేష్, ఉప్పరపల్లి మధు, రామ్ చరణ్, అరవింద్,సందీప్, తరుణ్, కర్రెన్ సురేష్,అనిల్,రాజు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన



నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; 10 లక్షల రూపాయల వ్యయం తో సి సి రోడ్డుకు శంకుస్థాపన మంగళవారం మండల కేంద్రంలోని మోర్తాల లక్ష్మారెడ్డి ఇంటిదగ్గర నుండి కస్తూర్బా స్కూల్ వరకు ఎంపీ ఓ విజయ కుమారి తో కలిసి గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వార్డులలో సిసి రోడ్లు ఉండేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలగురి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, దున్న మనీషా, పోలేబోయిన విజయ కుమారి, నాగవరపు రాము, కాసాని శైలజ, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు శీను, కాసాని వెంకన్న, గడ్డం మల్లేష్, దున్న రాజు, పందిరి శ్రీనివాస్ రెడ్డి, కాసాని శివకృష్ణ, వేపూరి గవాస్కర్, షేక్ ఇస్మాయిల్, గుండు విజయ రామారావు, దున్న ప్రదీప్, గ్రామ కార్యదర్శి ఎలక ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నాచారం, మార్చి 10(ప్రజాదర్బార్ ) నాచారంలోని హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ కొరకు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు బి ఆర్ ఎస్ రాష్ట్రా నాయకులు సాయి జెన్ శేఖర్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

# కారేపల్లి లో వైద్య శిబిరం విజయవంతం



కారేపల్లి ప్రజాదర్బార్ మా ర్చ్ 10ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మంగళవారం సింగరేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం అయిందని మండల వైద్యధికారి డాక్టర్ సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం లో జనరల్ మెడిసిన్, స్త్రీ వైద్య సేవలు, నేత్ర వైద్య సేవలు,పిల్లలు,ఎముకలు,దంత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ శిబిరం లో మొత్తం 332 మందికి వైద్య సేవలు అందించమని, గర్భిణీ స్త్రీ లు 27 మంది, మిగతా విభాగం లో 302 మంది కి వైద్య సేవలు అందించమన్నారు. రక్త పరీక్షలు 74 మందికి నిర్వహించడం జరిగింది. 32 మందిని మెరుగైన వైద్యం కోసం పై ఆసుపత్రి కి రిఫర్ చేశామని తెలిపారు.

# నరేందర్ రెడ్డి కీ శుభాకాంక్షల వెల్లువ

నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి10 తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల నర్సంపేట ప్రాంతంలో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో అసెంబ్లీ డిలిమిటేషన్‌కు ముందు మానుకోట నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శాసనసభ్యుడిగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి, నెక్కొండ మండల ప్రజలకు మరియు స్థానిక నాయకులకుసుపరిచితుడు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో భూంపల్లి దేవేందర్ రావు, చల్ల శ్రీపాల్ రెడ్డి వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాజ్యసభలో తెలంగాణ సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలందించాలని ఆకాంక్షించారు. వేం నరేందర్ రెడ్డి రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం రాజ్యసభలో రాష్ట్రానికి మరింత ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు

ముత్తారం,మార్చి9(ప్రజాదర్బార్) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు పాల్గొని స్వయంగా పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు.ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తాచెదారాలను తొలగిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుధాటి రవీందర్ రావు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది ప్రజల సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. గ్రామంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా,గ్రామ పంచాయతీ



సూచించిన ప్రదేశాల్లో మాత్రమే వేయాలని ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై బాధ్యతగా వ్యవహరించినప్పుడే గ్రామం ఆరోగ్యవంతంగా,ఆదర్శవంతంగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ పరిశుభ్రత కార్యక్రమంలో ముత్తారం గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు,ప్రజా ప్రతినిధులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భయం లేకుండా పరీక్షలు రాయాలి... శశిధర్ రెడ్డి



హస్తినాపురం మార్చి 10(ప్రజాదర్బార్ ) డివిజన్ పరిధిలోని నందనవనం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్‌ను హస్తినాపురం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశి మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ,దుర్గా శ్రీను,సమీ,ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్

కోదాడ,మార్చి10(ప్రజాదర్బార్): ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని



మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్,స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు.రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాలయంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలి

కాల్వశ్రీరాంపూర్,మార్చి10(ప్రజాదర్బార్): విద్యార్థినులకు మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కే.జి.బి.వీ ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కేజీబీవీ లోని తరగతి గదులు,డైనింగ్ హాల్,కిచెన్ ఏరియా పరిశీలించారు.విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన,ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కేజీబీవీ పరిసరాలను క్లీన్ చేయాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థినులకు అందించే ఆహారం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం అవసరమైన మేర పోషకాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు.అంతకు ముందు ఓదెల మండలం కొలనూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా అమలు చేస్తున్న పారిశుధ్య పనులు,ఫైల్ క్లీయరెన్స్ అంశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం

చేవెళ్ల, మార్చి 10(ప్రజాదర్బార్ ): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన--ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.వార్డు కౌన్సిలర్ కురువ మంగమ్మ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి దోహదపడుతుందని తెలిపారు.



# బహుజన్ సమాజ్ పార్టీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి



నాచారం, మార్చి 10 ( ప్రజాదర్బార్ ) బహుజన రాజ్యాధికార పితామహులు మాన్యవార్ కన్సిరాం 92వ జన్మదిన పురస్కరించుకొని మార్చి 15 న బి ఎస్ పి బహిరంగ ను నిర్వహించనున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బి ఎస్ పి నాయకులు పిలుపునిచ్చారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ చీఫ్ కోఆర్డినేటర్ బానోత్ రవీందర్ నాయక్‌హాజరై ఈ పోస్టర్ను విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి మల్లేష్, జిల్లా కోశాధికారి కొప్పు రాజయ్య, ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు మింద్రాల నర్సింగరావు, మల్కాజ్గిరి అసెంబ్లీ అధ్యక్షులు కీసర రామకృష్ణ, జిల్లా ఆఫీస్ సెక్రటరీ రమాకాంత్, మల్కాజ్గిరి అసెంబ్లీ నాయకులు వై రాజు, జి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.-**
**రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్.**




కాల్వశ్రీరాంపూర్,మార్చి10(ప్రజాదర్బార్):రెవెన్యూ సిబ్బంది ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మండల కేంద్రంలో రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో అధునాతన సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు.1986 లో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ప్రారంభమైందని
అప్పటినుండి ఆసుపత్రి డాక్టర్ల విశ్రాంతి భవనంలో తహసిల్దార్ కార్యాలయం ఇన్నాళ్లు కొనసాగిందన్నారు.శిథిలావస్థకు చేరినా తాత్కాలిక మరమ్మతు చేస్తూ 4 దశాబ్దాలుగా కార్యాలయం కొనసాగుతూ వచ్చిందని,.నూతన కార్యాలయ భవన నిర్మాణాన్ని పాలకులెవరూ పట్టించుకోన్న పాపాన పోలేదన్నారు.నేను ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో రూ.75 లక్షల నిధులు కేటాయించడంతో..నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం ఆధునిక హంగులతో సకల సౌకర్యాలతో నిర్మించుకోవడం జరిగిందని ప్రభుత్వం నిర్వహించే ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు,ఆర్డీవో గంగయ్య,తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్,ఎంపీడీవో రామ్మోహన్ చారి,మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్,నయాబ్ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్,మండల వ్యవసాయ అధికారి నాగార్జున,మండల పరిషత్ పర్యవేక్షకులు శ్రీధర్,ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు,మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్,నూనెటి సంపత్,మాజీ జెడ్పిటిసి లు వంగల తిరుపతిరెడ్డి,లంక సదయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవెన సదయ్య,వివిధ గ్రామాల సర్పంచ్ లు,డైరెక్టర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,ఉప సర్పంచ్ లు,సీనియర్ సహాయకులు ఎండి అజీమ్,ఆర్ఐలు వజిత్ ఆలీ,నిహారిక,కార్యాలయ సిబ్బంది,వార్డు సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముున్సిపాలిటీ పౌర సమాచార అధికారిని సస్పెండ్ చేయాలి

**- సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి-**
**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్**




నారాయణపేట జిల్లా ప్రతినిధి,మార్చి 10,ప్రజా దర్బార్:జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యములో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ కార్యాలయ పి ఐ ఓ తారీకు 07-11-2025 నాడు సమాచారం కోసం దరఖాస్తు చేస్తే,పి ఐ ఓ సెక్షన్ 6(3) ప్రకారంగా జిల్లాలోని అన్ని శాఖలకు బదిలి చేసే క్రమంలో నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయనికి బదిలీ చేస్తే, అక్కడున్న పి ఐ ఓ నిర్లక్ష్యంగా సమాచారం కోసం దరఖాస్తు చేసిన 7 అంశాలకు నిల్ అని సమాధానం ఇస్తూ,ఇందులో సెక్షన్ 4(1)(బి) అడిగిన అట్టి అంశానికి కూడా నిల్ అని సమాధానం లెటర్ పూర్వకంగా పంపించారు. ఇంత నిర్లక్ష్యంగా సమాచార హక్కు చట్టాన్ని బలహీనపరిచే విధంగా, డ్యూటీ పరంగా ఇంత నిర్లక్ష్యం చేసిన అట్టి అధికారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి కు కంప్లయింట్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య,జిల్లా ఇంచార్జీ కుర్మయ్య,జిల్లా కార్యదర్శి గజలప్ప, నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీమిండియాకు బీసీసీఐ
# రూ, 131 కోట్ల భారీ నజరానా!




కొత్తూరు, మార్చి 10 (ప్రజా దర్బార్): ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో విజేతగా నిలిచిన భారత జట్టుపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మంగళవారం కనక వర్షం కురిపించింది. ఏకంగా రూ. 131 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్ ప్రకటించింది.భారత క్రీడా చరిత్రలోనే అత్యధిక రివార్డ్ ఇది. గతంలో కంటే రూ.6 కోట్లు ఎక్కువగా నజరానా ప్రకటించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన రోహిత్ సేనకు బీసీసీఐ రూ. 125 కోట్ల క్యాష్ ప్రైజ్ అందజేసింది. అప్పుడు జట్టు మెంబర్స్ తలో రూ.5 కోట్లు తీసుకోగా.. రిజర్వ్ ప్లేయర్లకు రూ. 1 కోటి చొప్పున క్యాష్ ప్రైజ్ దక్కింది.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగులతో చిత్తు చేసిన టీమిండియా వరుసగా రెండో టైటిల్ గెలవడంతో పాటు మూడో ట్రోఫీని ఖాతాలో వేసుకుంది. అంతేకాకుండా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. దాంతో సూర్యసేనకు బీసీసీఐ రూ. 131 కోట్ల భారీ రివార్డ్ ప్రకటించింది. ఈ మేరకు బీసీసీఐ మంగళవారం ఓ ప్రకటనను విడదలు చేసింది.ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026లో సాధించిన ఘనవిజయానికి గుర్తుగా.. భారత క్రికెట్ జట్టుకు బీసీసీఐ రూ. 131 కోట్ల రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించిన భారత్ ప్రతిష్టాత్మక ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ విజయంతో టీమిండి తన టైటిల్‌ను నిలబెట్టుకోవడంతో పాటు ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ చరిత్రలో వరుసగా రెండుసార్లు టైటిల్ నెగ్గిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. అంతేకాకుండా, మూడుసార్లు టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న తొలి జట్టుగా కూడా అవతరించింది. ఈ ఫార్మాట్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయం నేపథ్యంలో ఆటగాళ్లను, సహాయక సిబ్బందిని, సెలెక్టర్లను బోర్డు మరోసారి అభినందిస్తూ.. భవిష్యత్తులో కూడా వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.'అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఈ ప్రకటనలో పేర్కొన్నారు. 131 కోట్ల భారీ క్యాష్ రివార్డ్‌లో ఎవరికి ఎంత?అనే వివరాలను బీసీసీఐ వెల్లడించలేదు. జట్టులోని 15 మంది సభ్యులకు రూ. 5 కోట్ల నుంచి రూ. 6 కోట్ల చొప్పున లభించే అవకాశం ఉంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ కోచ్‌లకు కూడా ప్లేయర్లతో సమంగా క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నారు. ఫిజియోలు, ట్రైనర్లు, మసాజర్లు, ఇతర సహాయక సిబ్బందికి వారి హోదాను బట్టి రూ. 1 కోటి నుంచి రూ. 2 కోట్ల వరకు లభించవచ్చు. జట్టును ఎంపిక చేసిన సెలెక్షన్ కమిటీ సభ్యులకు కూడా కోటి చొప్పున నగదు పురస్కారం దక్కవచ్చు.

# ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఆశయ సాధనకై పునరాంకితమవుదాం.!!




గోదావరిఖని టౌన్, మర్చి 10(ప్రజాదర్బార్): సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 10వ వర్ధంతి సందర్భంగా తేది:10/03/2026.రోజున గోదావరిఖని. ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిన్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్లి మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పార్టీలో సుదీర్ఘకాలంగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉద్యమ బాధ్యతలు నిర్వహించారన్నారు. ప్రతిఘటన పోరాటపంథా లో 48 ఏళ్లపాటు తన జీవిత తుది శ్వాస వరకు రహస్య జీవితం గడిపారన్నారు. రవన్న కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చేపట్టిన ప్రజా యుద్ధపంథా మార్గంలో గోదావరి లోయ పోరాటాలను నిర్మించి వేలాది ఎకరాల భూములను పేద ఆదివాసి గిరిజన ప్రజానీకానికి సాధించి పెట్టాడన్నారు.ఆదివాసులకు అనేక గ్రామాలను నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలను తీర్చాడన్నారు. పార్టీని ఐక్యంగా ముందుకు తీసుకుపోవడానికి రవన్న కృషి ఎనలేనిదని అన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 2016 మార్చి 9వ తారీఖున బ్రెయిన్ స్ట్రోక్ గురై భౌతికంగా దూరం అవడం భారత విప్లవోద్యమానికి, విప్లవకారులకు తీవ్రమైన నష్టమన్నారు. కామ్రేడ్ రవన్న ఆశయ సాధనకై అందరం పునరాంకితమవ్వాలని అన్నారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, భారతదేశ చట్టాలన్నింటిని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ తన ఫాసిస్టు పాలనను నెలకొల్పడానికి మరింత దూకుడుగా ముందుకు వస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను అంతమొందిస్తుందన్నారు. ప్రశ్నించే వారందరినీ అర్బన్ నక్సలైట్ల పేరుతో అక్రమ కేసులు పెట్టి నిర్బంధిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమీషన్లు దండుకోవడానికి మూసి సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతుందన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) స్వప్నించిన సమసమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం బలమైన మిలిటెంట్ ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, కార్యదర్శి ఏ వెంకన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్ చిలుక శంకర్, బతుకుల రాజన్న, స్థానిక నాయకులు కే ధర్మేందర్, ఎస్ ప్రసాద్,అవినాష్, శ్రీనివాస్ ,బొట్టు రవికుమార్, ప్రేమ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు అడ్డాగా మారిన
# హుస్నాబాద్ బస్టాండ్ అనే వార్త కు స్పందన

**ప్రజాదర్బార్‌వార్తకు స్పందించిన పోలీసు అధికారులు-**

**నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తాం-**
**హుస్నాబాద్ సిఐ కే. శ్రీను**


31 YEARS ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక
PRAJADARBAR TELUGU DAILY
www.prajadarbar.net
Telangana - 09 Mar 2026 - Page 3

దొంగతనాలకు అడ్డగా మారిన హుస్నాబాద్ బస్టాండ్..!
బస్టాండ్ లోసీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

కవ్వ వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్

హుస్నాబాద్, మార్చి 8 ప్రజాదర్బార్ దొంగలకు దొంగతనాలకు అడ్డాగా హుస్నాబాద్ బస్టాండ్ మారిందని నిత్యం సెల్ ఫోన్లు మరియు విలువైన వస్తువులు జేబులు కొడుతూ ప్రజలను,విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనిపై ఆర్టీసీ సిబ్బంది కానీ పోలీస్ సిబ్బంది గానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని భారతీయ జనతా పార్టీ కిసాన్ సన్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. రెండు కోట్ల రూపాయలతో బస్టాండ్ ఆధునికరణ చేయడం హర్షనీయం కానీ దానిలో మూడవ కన్ను అయినటువంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని, సీసీ కెమెరాలు బస్టాండ్ లో లేకపోవడం వల్ల ప్రయాణికుల యొక్క జేబులు కొడుతూ సెల్ఫోన్ లతో పాటు విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్తున్నారని ఆర్టీసీకి సంబంధించిన పోలీసులు వీధిలో నిర్లక్ష్యం చేస్తూ బస్సులను ఇచ్చేటువంటి క్యాబిళ్ళకే పరిమితమవుతున్నారని ఆర్టీసీ పోలీసులు బస్టాండ్ లో విధుల్లో నిర్లక్ష్యం మరియు పోలీసుల నిఘా లేకపోవడంతో ప్రయాణికులకు దొంగతనాలతో తప్పని తిప్పలుగా మారిందని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు జిల్లా ఆర్ఎం స్పందించి వెంటనే హుస్నాబాద్ బస్టాండ్ లో సీసీ కెమెరాలు వెంటనే ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ ప్రజలు తో పాటు వివిధ పార్టీలు భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.బస్టాండ్ లో జరుగుతున్న వరుస దొంగతనాలపై పోలీసు అధికారులకు వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.



హుస్నాబాద్, మార్చి 10 ప్రజాదర్బార్ దొంగతనాలకు అడ్డగా మారిన హుస్నాబాద్ బస్టాండ్ సీసీ కెమెరాలు లేకపోవడంతో వరుస దొంగతనాలు పెరిగిపోయాయనె ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన హుస్నాబాద్ పోలీస్ అధికారులు వెంటనే సీసీ కెమెరాలు అమరుస్తామని నేరాలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం కోసం కృషి చేస్తామని హుస్నాబాద్ సిఐ కే. శ్రీను అన్నారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజాదర్బార్ రిపోర్టర్ తో ఫోన్లో మాట్లాడిన సిఐ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఆర్టీసీ అధికారులకు ప్రతిపాదనలు పంపించామని,వీలైనంత తొందరలో ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని,ఆర్టీసీ అధికారుల నుండి ప్రతిపాదనలు రాగానే బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలను అదుపులో తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎవరైనా వ్యాపారస్తులు కానీ దాతలు సహకరిస్తే వెంటనే నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తామని సిఐ అన్నారు.హుస్నాబాద్ పట్టణంలో నేరాలపై పోలీసులు అలర్ట్ గా ఉన్నారని తెలిపారు.నేరాల నియంత్రణ కొరకు గ్రామాలలో ఇప్పటికే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# గ్రామీణ క్రీడాభివృద్ధికి బిజెపి చేయుత

**క్రీడాబివృద్ధికి చేయుత బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోండయ్య.**



మక్తల్ మార్చి 10 ప్రజా దర్బార్ మక్తల్ జనాభా అభివృద్ధిలో పోటీ పడుతున్న దేశంలో విశ్వ మేటి క్రీడాకారులను గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని పార్లమెంటు పరిధిలో అతిపెద్ద క్రీడా వేదికగా నిర్వహిస్తున్నమని. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొండయ్య.బి.లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు .
మంగళవారం మధ్యాహ్నం పట్టణాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి గృహంలో నిర్వహించిన హాజరైన వారు మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు పరిధిలో అతిపెద్ద క్రీడా వేదికగా నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి సంసద్ ఖేలో మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా, పాలమూరు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ మండలాల్లో కేంద్రాల్లో పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
ప్రతిభావంతులైన యువకులు ఉన్న దేశంలో క్రీడా రంగంలో ఆదర్శ ప్రోత్సాహం లేకపోవడం వల్ల పోటుపడేందుకు గాను ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతం నుండి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పాలమూరు పార్లమెంటు పరిధిలో డీకే అరుణమ్మ ఆధ్వర్యంలోఅన్ని మండలాలు నియోజకవర్గ కేంద్రాల్లో పార్లమెంటు స్థాయి క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, పరుగు పందెం క్రీడలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నామని క్రీడాకారులు యువత పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు.16 ఎళ్ళ నుండి 40 ఎళ్ళ వయ్యస్సున్న పురుషులు మహిళలకు వేరువేరుగా పోటీలను ఉంటాయని అందుకు మార్చి 9 నుండి 24 వరకు = కోడ్ (స్కానర్) ప్రతి మండలంలో ఇన్చార్జిలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ క్రీడలు ఏప్రిల్ 9 నుండి 24 వరకు క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ,పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా బిజెపి అనుబంధ వివిధ విభాగాల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం:




నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి10 నెక్కొండ మండలంలోని అలంకానిపేట గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ప్రజా పాలనలో భాగంగా మాదక ద్రవ్యాలు నిర్మూలనే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, కోలా రజిత, ఇడంపాక లక్ష్మి, బంగారు రాజు, కోరుకొండ అలివేణి, హైమ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, ఎంపిటీసీలు, వార్డు మెంబర్ లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘశీ నాయకులు, రైతులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలంఖానిపేట గ్రామ పశు వైద్యాశాలలో గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ పశువులకు గాలికుంటు టీకాలు అందించారు. ఈ కార్యక్రమం లో పశు వైద్యాధికారి నోముల రామ్మోహన్, అసిస్టెంట్ జంపయ్య, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల ఉప్పలయ్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాశం, గ్రామ వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

**- గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య**

**- జిఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళి నాయక్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి**



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (ప్రజాదర్బార్):** గొల్ల కురుమల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని గొర్రెలు మేకలు పెంపకం దారులు సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య డిమాండ్ చేశారు.

మంగళవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ మురళి నాయక్ ను కలిసి గొర్రెల మేకల సంఘం దారులు పలు డిమాండ్లతోటి వినతిపత్రం ఇస్తు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో 10వెల కోట్లు కేటాయించాలని... కర్ణాటక తరహాలో గొర్రెల కాపరులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని... నగదు బదిలీ ఏర్పాటు చేయాలన్నారు. గొర్రెలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేటట్లు చూడాలని.. ప్రతి మూడు నెలలకు ఒకసారి నాణ్యమైన నట్టలమందు ఉచితంగా తాగించాలన్నారు. ప్రతి గ్రామంలో సామూహిక గొర్రెల షెడ్డులు నిర్మాణం చేసి, నీటి తొట్లు నిర్మించాలని.. సబ్సిడీ మీద జీవాలకు దాణా గడ్డి గింజలు సరపర చేయాలని... ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని... 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు 5000 పింఛన్ మంజూరు చేయాలని... ప్రమాదం ద్వారా చనిపోయిన గొర్రెలకు 10 లక్షల సబ్సిడీ ఇవ్వాలని... అన్నారు. వినతి పత్రం అందుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ గొర్రెల కాపరులను కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్ని రకాలుగా హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల సంఘం జిల్లా నాయకులు గంద్రకోటి కూమార్, చిత్తారి సోమన్న, ఎడ్ల శ్రీను, అమడగని రఘు, వెర్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలు

**- వేద పండితుల ఆశీర్వచనంతో కూడిన జన్మదిన శుభాకాంక్షలు**



**శేరిలింగంపల్లి , ప్రజాదర్బార్ ప్రతినిధి :** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఉమ్మడి ఆంధ్రప్ర బ తెలంగాణ రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ , తనయుడు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ విల్లాస్ నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన జన్మదిన వేడుకలలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సభ్యులు, అభిమానులు.. ప్రతిఒక్కరూ విచ్చేసి యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ని గజమాలలతో, శాలువాలతో సత్కరస్తూ.. పూలబొకేలను బహుకరిస్తూ.. ఆత్మీయతతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదిస్తూ.. హృదయపూర్వకంగా నిండుమనస్సుతో భగవంతుని రాగం అనిరుధ్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా తండ్రికి తగ్గ తనయుడిగా అభివృద్ధి మార్గంలో మమ్మల్ని నడిపిస్తున్న ఆశయాల యువనేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాగం అనిరుధ్ యాదవ్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళ నవ్వుతూ.. ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆ భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం స్వీకరించి జన్మదిన వేడుకలను జయప్రదం చేశారు.

# గ్రామాభివృద్దే లక్ష్యంగా ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చెయ్యాలి

**- అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**





**కొమురవెల్లి మార్చి 10 (ప్రజాదర్బార్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సూచించారు. మంగళవారం మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలో కొనసాగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తాగు నీటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 99రోజుల పాటు కొనసాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని సర్పంచ్ జంగని రవిని కోరారు. గతంలో రోడ్డు వెడల్పులో తీసి వేసిన వీరజవాన్ చంద్రారెడ్డి విగ్రహం ఏర్పాటు చేసుకుంటామని అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు అదనపు కలెక్టర్ ను కోరగా దానికి సంబందించిన వివరాలతో పూర్తి సమాచారంతో తనను సంప్రదించాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మప్ప, ఎంపీఓ శ్రీనివాస వర్మ, ఉపసర్పంచ్ రఘుపతి రెడ్డి, తురాయి నవీన్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు,ఉపాధి హామి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్ల పాఠశాలకు రోటరీ క్లబ్ నుండి కంప్యూటర్లు, క్రీడా సామగ్రి పంపిణీ



**చేవెళ్ల, మార్చి 10(ప్రజాదర్బార్ ):** రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ సభ్యులు ఊరెల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లు, ప్రొజెక్టర్, ఫర్నిచర్, ట్యూబ్లైట్లు, ఫ్యాన్లు మరియు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు కళ్యాణ్ పంగులూరి, కార్యదర్శి లక్ష్మి విసిరెడ్డి, సభ్యులు బాలకోటి సర్, చక్రవర్తి సర్ పాల్గొన్నారు. పాఠశాలకు అవసరమైన అన్ని సామగ్రిని వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. యాదగిరి, సిబ్బంది కె. శేఖర్, ఎస్. వెంకటేశం, పి. ప్రవీణ్, పి. సునీత తదితరులు, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం

**- ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్**



**కుల్కచర్ల,మార్చి 10(ప్రజాదర్బార్)**గ్రామంలో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీలో ఎస్సీ కాలనీలో మంచినీటి సరఫరా కోసం జరుగుతున్న నూతన పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తు, ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు భాస్కర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలన్ని పరిశుభ్రంగా ఉండాలి..!

**-అబ్బాయిపాలెం లో**

**- ప్రణాళిక పనులను పరిశీలనలో**

**-జెడ్పి సీఈవో పురుషోత్తం**



**మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 10 :**-రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక పనులలో భాగంగా అన్ని గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ సీఈవో పురుషోత్తం అన్నారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామపంచాయతీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. మురికి కాలువలో చెత్త ఉండవద్దని, మంచినీళ్ల పంపుల వద్ద మురికిగుంటలు లేకుండా శుభ్రంగా ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శులు 99 రోజుల ప్రణాళిక పనులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ ఓ ధారావత్ సోమల నాయక్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, కారోబార్ అలవాల యాదగిరి, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అప్పరెడ్డిపల్లి కొత్తచెరువును సందర్శించిన డిడిఈ సమ్మయ్య



**మాడుగుల మార్చి (10 (ప్రజాదర్బార్ ):** మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామ పరిధిలోని కొత్త చెరువులో సర్వేనెంబర్ 168 లో ఉన్న భూమి అన్యాక్రాంతమవుతుందని ఇటీవల మాడుగుల తాసిల్దారు వినయ్ సాగర్ కు గ్రామ ప్రజలు వినతి పత్రంలో కోరారు. చెరువు అన్యాక్రాంతం పై పలు పత్రికల్లో సైతం వార్తలు ప్రచురితం అయ్యాయి. అలుగునీటికి అడ్డంగా ఫెన్సింగ్ చేయడం, నాలా నీరుకు అడ్డంగా ఉన్న 12 ఫీట్ల కట్టలను ధ్వంసం చేయడం, చెరువు లోని పొలము అలుగు కింద పొలము అన్యాక్రాంతమవుతుందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమ్మయ్య, సహాయ ఇంజనీర్ మహేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. గ్రామస్తుల సమక్షంలో వారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అక్కడి రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్లాక్ వాయిస్ సంస్థ చైర్మన్ శ్రీధర్ గోవింద్, ఆయకట్టు రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తగు విధంగా చర్యలు తీసుకొని, గ్రామ అస్తిత్వమైన కొత్త చెరువును కాపాడాలని కోరారు.

# చెరువులో విద్యుత్ వైర్లు తెగిపడి గొర్రెలు మృతి






**మునగాల, మార్చి 10(ప్రజా దర్బార్)** వ్యవసాయ మోటార్లకు ఉన్న విద్యుత్ వైర్లు చెరువులో తెగిపడి 23 గొర్ల మృతి చెందిన సంఘటన కొక్కిరేణి గ్రామంలో చోటుచేసుకుంది. గొర్ల కాపరి అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన చింతకాయల అరుణ్ కుమార్ అనే గొర్రెల కాపరి మంగళవారం గ్రామ సమీపంలో తన గొర్రెలను మేపుతూ కొక్కిరేణి చెరువులో నీటిని తాపేందుకు తీసుకువెళ్లగా అప్పటికే చెరువులో వ్యవసాయ మోటార్లకు ఉన్న విద్యుత్ వైర్ నీళ్లలో తెగిపడటంతో చెరువు నీటిలో విద్యుత్ సరఫరా కావడంతో మంచినీళు తాగుతున్న 23 గొర్రెలు విద్యుత్ షాక్ గురై మరణించాయి. మరణించిన గొర్రెల విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని గొర్రెల కాపరి అరుణ్ కుమార్ విలపిస్తూ తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. సంఘటన తెలుసుకున్న పోలీసులు చెరువు దగ్గరికి వెళ్లి గొర్లు మరణించిన రైతును ఓదార్చి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం - మున్సిపల్ చైర్మన్ని



**ట్యాల మార్చి 10 (ప్రజాదర్బార్)**మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పరిశుభ్రతే లక్ష్యమని మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా 8వార్డులోనీ బహిరంగ ప్రదేశంలో చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో క్లీనింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వార్డుల్లోని సమస్యలపై నిరంతర పర్యవేక్షించడం జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో చిట్యాల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్,కౌన్సిలర్లు కుక్కల మోహన్,ఏర్పుల పరమేష్,బొబ్బలి సందీప రాంరెడ్డి,ఎండి షబానా అజీమ్,నాయకులు ఇమ్రాన్,జిట్టా రవి,రుద్రవరం లింగస్వామి, అమరోజు మదన్,తదితరులు పాల్గొన్నారు.

# పీ ఎన్ జీ గ్యాస్ పైప్ లైన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ,మార్చి10(ప్రజాదర్బార్):** పీ ఎన్ జీ ఆర్ బి 2.0 డ్రైవ్ లో భాగంగా ఇంటింటికి పైప్ లైన్ ద్వారా గ్యాస్ సప్లై చేయడానికి స్మార్ట్ మీటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎల్.పి.జి తో పోలిస్తే పైప్ లైన్ గ్యాస్ ధర తక్కువ మరియు ప్రమాదాలు జరగడానికి వీలు లేకుండా అందరికి ఉపయోగకరం గా ఉంటుంది అని ఆమె అన్నారు .ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ముందు రోజుల్లో నియోజకవర్గం మొత్తం ఇదే విధంగా పైప్ లైన్ గ్యాస్ సప్లై కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెగా గ్యాస్ కంపెనీ మేనేజ్మెంట్, మరియు వార్డ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు




**జన్నారం, మార్చి 10 (ప్రజాదర్బార్)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో జన్నారం మండలం పొనకల్కు చెందిన వ్యవసాయ శాఖ ఏఈఓ త్రిసంధ్యకు "బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్" అవార్డు ప్రదానం చేశారు. వ్యవసాయ శాఖలో రైతులకు అందిస్తున్న సేవలు, వ్యవసాయ అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న కృషిని గుర్తిస్తూ జిల్లా అధికారులు ఈ అవార్డును అందజేశారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాల అమలులో చురుకుగా పనిచేయడం వంటి అంశాల్లో త్రిసంధ్య విశేషంగా కృషి చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సహోద్యోగులు, రైతులు మరియు స్నేహితులు త్రిసంధ్యను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు కొనసాగిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం

## - వరంగల్ కమీషనరేట్ పరిధిలో హోరెత్తిన చైతన్య

**వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)**10మార్చి:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల వేడుకల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనపై భారీ ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ, విద్య, ఆరోగ్య శాఖల సమన్వయంతో విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఈ సదస్సులు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున గళం విప్పాయి. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమాలు డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు పునాది వేశాయి.

**అజాం జాహి మిల్స్ కాలనీ: బూడిదగడ్డ జంక్షన్ వద్ద ప్రతిజ్ఞా కోట**

అజాం జాహి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్నంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అండర్ బ్రిడ్జి నుంచి బూడిదగడ్డ జంక్షన్ వరకు విద్యార్థులు, ఆటో డ్రైవర్లతో భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. మాదకద్రవ్యాలను వేళ్లతో సహా పెకిలిస్తామని సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు. సీఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో రాజశ్రీ గార్డెన్ లో జరిగిన సదస్సులో విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు.

**ఎల్బీ కాలేజీ: చైతన్య దీప్తులైన విద్యార్థులు**

వరంగల్ నగరంలోని ఎల్బీ కాలేజీలో హైదరాబాద్ ఈగల్ ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. టీజీఎన్ఏబీ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాస్, మట్టవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎక్సైజ్ సీఐ ప్రభాకర్ రెడ్డి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు. 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**హన్మకొండ: యువత లక్ష్యాలకు డ్రగ్స్ గ్రహణం**

హన్మకొండలోని మాస్టర్ జీ, పింగిలి డిగ్రీ కళాశాలల్లో నార్కోటిక్స్ విభాగం ప్రత్యేక అధికారి గిరిధర్ ఐపీఎస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డ్రగ్స్ అనేది యువత కలలను చిదిమేసే పెద్ద ప్రమాదమని, ఒత్తిడి తగ్గించుకోవడానికనే సాకుతో వీటికి బానిసలు కావద్దని హెచ్చరించారు. ఎవరైనా ప్రలోభపెట్టినా ధైర్యంగా 'లేదు' అని చెప్పగలగడమే నిజమైన విజేత లక్షణమని పేర్కొన్నారు. ఏసీపీ నరసింహారావు, ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ పాల్గొన్న ఈ సదస్సులో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

**మడికొండ: మత్తుకు దూరం.. ప్రగతికి మార్గం**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో టీజీఎన్ఏబీ సహకారంతో నిర్వహించిన సదస్సులో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత మత్తు పదార్థాల బారినపడి తమ బంగారు భవిష్యత్తును బుగ్గి చేసుకోవద్దని పిలుపునిచ్చారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు టీజీఎన్ఏబీ, ఈగల్ టీమ్స్ అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. సుమారు 700 మంది గ్రామ ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల వల్ల కలిగే సామాజిక, ఆర్థిక నష్టాలను వివరించారు.

**దామెర: పాఠశాల స్థాయి నుంచే పటిష్ట నిఘా**

దామెర మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 'పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట' కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఊరుగొండలో 350 మంది విద్యార్థులు ప్లకార్డులతో ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై కొంక అశోక్ మాట్లాడుతూ.. డ్రగ్స్ విక్రయదారుల సమాచారం ఇస్తే వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. యువత చదువు, క్రీడలపై దృష్టి సారించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**కేయూసి: భద్రతతో కూడిన భవిష్యత్తు**

హన్మకొండలోని శుభం, జక్రియ ఫంక్షన్ హాళ్లలో నిర్వహించిన సదస్సుల్లో టీజీఎన్ఏబీ ఎస్పీ గిరిధర్ ఐపీఎస్, ఈగల్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మహిళా భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల విద్యార్థినులకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఏసీపీ నెహ్రూ నాయక్, మెడికల్ ఆఫీసర్ రమ్య, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.మామునూర్: క్రీడలతోనే పరిపూర్ణ ఆరోగ్యంమామునూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే, జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఏసీపీ వెంకటేష్, డీఎస్పీ సోమనాథం నేతృత్వంలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ చేసి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఎస్హెచ్ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**నెక్కొండ: చదువుపై దృష్టి.. బంగారు భవిష్యత్తు**

నెక్కొండ పరిధిలో ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, టీజీఎన్ఏబీ ఇన్ స్పెక్టర్ జీకే ప్రసాద్ 'ఈగల్ టీమ్'తో కలిసి అలంకానిపేట, తోపనపల్లి, ముదిగొండ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావద్దని, చదువుపై దృష్టి సారిస్తేనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పిలుపునిచ్చారు. తహసిల్దార్ వేముల రాజ్ కుమార్, ఎంపీడీవో లావణ్య పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు.దుగ్గొండి: మాదకద్రవ్యాలకు వ్యతిరేక పోరాటందుగ్గొండి మండలంలోని గిర్నిబావి మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల, నాచినపల్లి, వెంకటాపురం ఉన్నత పాఠశాలల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి విద్యార్థులను చైతన్యపరిచారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక నష్టాలను వివరిస్తూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. డ్రగ్స్ అమ్మే వారి సమాచారాన్ని పోలీసులకు అందించి సామాజిక బాధ్యతను చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రావుల రణధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి మరణం..

### - జిల్లాలో విషాదం



**రామారెడ్డి , 10 మార్చి, ( ప్రజా దర్బార్ )** :మాసాయిపేట వద్ద నేషనల్ హైవే-44 మీద ఘోర రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మాజీ జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి మృతి చెందారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లి చెట్టుకు ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది .అన్నారం గ్రామానికి చెందిన రఘోత్తం రెడ్డి, మద్దికుంటకు చెందిన తిరుపతి రెడ్డికి తీవ్ర గాయాలు పాలయ్యాయి.వారిని సమీప ఆసుప త్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు దుర్ఘటన స్థలంలో పరిశోధన నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో అమిత సేవలుతెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మోహన్ రెడ్డి పంచాయతీ రాజకీయాల్లో మండల ప్రజలకు సేవ చేశారు. ఆయన మృత్యుతో రామారెడ్డి, మెదక్ జిల్లాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి.ఆయన సేవలు మాతో జీవించి ఉంటాయి. మృత్యు తట్టుకోలేకపోతున్నాం అంటూ స్థానికులు తెలిపా రు.ప్రమాదానికి అతి వేగం, రోడ్డు పరిస్థితులే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. హైవేలపై ప్రమాదాలు తగ్గాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పెంచికలపేట్‌లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**పెంచికలపేట్,ప్రజాదర్బార్ :** కేంద్ర ప్రభుత్వ నియమాల ప్రకారం పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించబడుతోందనీ ఈ కార్యక్రమంలో భాగంగా పెంచికల్ పేట్ మండలం పెంచికలపేట గ్రామంలో నాలుగు నెలల వయసు పైబడిన పశువులకు, గేదెలకు టీకాలు వేయడం జరిగిందని,ఈ కార్యక్రమం రైతుల పశుపోషణకు గణనీయమైన ఊరట ఇస్తుందనీ మండల పశువైద్య అధికారి డాక్టర్ రాకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ ఉస్మాన్, రైతులు, పశువైద్య సిబ్బంది శివకుమార్, శేఖర్ పాల్గొన్నారు.

# రైతు వేదిక వద్దకు మటన్ మార్కెట్ తరలింపు

## - ఆరు నెలల్లోనే శాశ్వతం మడిగెల నిర్మాణ పనులు

## - గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య



**దోమకొండ మార్చ్ 10 ( ప్రజా దర్బార్ )**దోమకొండ మండల కేంద్రంలో కుక్కల బెడద నివారణ కోసం గ్రామంలోని రైతు వేదిక వద్ద గల గ్రామపంచాయతీ స్థలంలోకి మటన్ మార్కెట్ ను తరలించి ఆరు నెలల్లోనే శాశ్వత మడిగల నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య తెలిపారు. మంగళవారం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన పాలకవర్గం సమావేశంలో గ్రామ సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో పిచ్చికుక్కల బెడద ఎక్కువైందని దీనితో సోమవారం పిచ్చి కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఆరుగురిపై దాడి చేశానని తెలిపారు. పిచ్చికుక్కల దాడికి గురైన ఆరుగురిని కామారెడ్డి హైదరాబాద్ ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తరపున 5 లక్షలు , ఎంపీ సురేష్ శెట్కార్ తరపున 5 లక్షలు మంజూరు చేయించి శాశ్వత మార్కెట్ నిర్మాణానికి కటికే సోదరులకు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ నరసయ్య తెలిపారు. గ్రామ పంచాయ తీ పాలకవర్గ సభ్యులతో సర్పంచ్ జిపిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కటిక సంఘం సభ్యులతో మాట్లాడి మటన్ మార్కెట్ ను రైతు వేదిక వద్దకు తరలించేందుకు ప్రణాళికను తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారి తరపున 5 లక్షలు, ఎంపీ సురేష్ శెట్కర్ గారి తరపున 5 లక్షల ను మంజూరు చేయించి శాశ్వత మాడిగల నిర్మాణానికి కృషి చేస్తానని కటిక సోదరులకు సర్పంచ్ నర్సయ్య హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న మడిగేలను కటికే దుకాణదారులు రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసుకోనున్నట్లు తెలిపారు. శాశ్వత మడిగల నిర్మాణానికై ఆరు నెలల సమయంలో పనులు పూర్తి చేయిస్తామన్నారు. తాత్కాలికంగా రైతు వేదిక వద్ద మటన్ మార్కెట్ ఏర్పాటుకు బోరు మోటర్ తో పాటు 2000 లీటర్ల వాటర్ ట్యాంక్ ను ప్రజల సౌకర్యార్థం తక్షణమే గ్రామపంచాయతీ నుండి ఏర్పాటు చేయిస్తామని, ఆరు నెలల్లోపు అక్కడే శాశ్విత నిర్మాణాలు చేపట్టి కటిక సోదరులకు అందజేస్తా మని హామీ ఇచ్చారు. దోమకొండ మటన్ మార్కెట్ పెద్దది కావడంతో భిక్కనూరు, బీబీపేట, మాచారెడ్డి, జంగంపల్లి పెద్ద మల్ల రెడ్డి తో పాటు ఇతర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి మటన్ తీసుకెళ్తుంటారని ప్రస్తుతం కొనసాగుతున్న మార్కెట్ వద్ద వాహనాలు కూడా పార్కింగ్ చేయడానికి స్థలం లేక నాలుగు దారులు ట్రాఫిక్ తో జామ్ అవుతుందని అన్నారు. అందువలన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇట్టి నిర్ణయం పాలకవర్గ సభ్యులతో కలిసి తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా పిచ్చికుక్కలు కనిపిస్తే పాలకవర్గ సభ్యులకు తెలియజేయాలని, వాటిని పట్టుకొని తరలించేందుకు ప్రయత్నిస్తామని సర్పంచ్ వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు శేఖర్,, అమర్నాథ్, శ్రీనివాస్, సుధాకర్, ఎల్లయ్య, కటిక సంఘం సభ్యులు హరిలాల్, బాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో అభివృద్ధికి బాటలు

## - ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్, మార్చి 10 (ప్రజా దర్బార్)**ప్రజల సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులకు సూచించారు.మంగళవారం తుర్కయంజాల్లోని సిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం చంద్రకళ, శంషాబాద్ జోనల్ కమిషనర్, సర్కిల్ అధికారులు, నాయకులతో కలిసి కాలనీలలో రోడ్లను ఊడ్చి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొత్తగా రేషన్ కార్డులు పొందే వారికి సకాలంలో అందేలా చూడాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంద శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగం ఉన్న ప్రతి కుటుంబానికి గృహ జ్యోతి పథకం ప్రయోజనం అందేలా చూడాలని పేర్కొన్నారు.పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు సర్కిల్ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిగణలోకి తీసుకుని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోశిక ఐలయ్య, కొత్త కురుమ మంగమ్మ, మెతరి అనురాధ, కాకుమాను సునీల్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, సామ భీమ్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, మెతరి దర్శన్, కొంతం వెంకట్ రెడ్డి, గుడ్ల అర్జున్, ఎస్‌డబ్ల్యూఎం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్లు, ఎస్‌డబ్ల్యూఎం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎలక్ట్రిసిటీ డీఈ, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎంలు, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, ఆదిభట్ల సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమకొండ మండలంను చెస్ లో అగ్రగామిగా నిలుపుతాం

## - ఎంపీడీఓ నిరుడి ప్రవీణ్, ఎంఈఓ విజయ్ కుమార్




**దోమకొండ మార్చ్ 10( ప్రజా దర్బార్ )**కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో చెస్ పోటీలో అగ్రగామిగా నిలుపుతామని ఎంపీడీవో నీరుడి ప్రవీణ్ కుమార్ ఎంఈఓ విజయ్ కుమార్ లు అన్నారు. మంగళ వారం చెస్ నెట్వర్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ సెండ్ బాక్స్ మరియు ఆత్మచరణ్ రెడ్డి, జస్ట్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కొదటి సహకారంతో దోమకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డులను ఎంపీడీవో ఎంఈఓలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దోమకొండ మండల విద్యాధికారి విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ: విద్యార్థులకు చెస్ బోర్డులు అందించడం శుభపరిణామని భారతీయ పురాతనమైన ఆటలలో చెస్ అతి ముఖ్యమైనదని, జీవితంలో వేసే ప్రతి అడుగు ఏ విధంగా వేయాలో నేర్పుతోందన్నారు. సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి లోని అన్ని మండలాలకు అధ్యాపకులకు, విద్యార్థులకు సౌత్ క్యాంపస్ నోడల్ సెంటర్ గా రానున్న రోజులలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. మండల విద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ: ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు చెస్ పట్ల అవగాహణ కల్పించి విద్యార్థులు అధ్యాపకులు ఆడటం వల్ల మానసిక సామర్థ్యం పెరుగుతుందన్నారు. అనంతరం 160 చెస్ బోర్డులను దోమకొండ మండలంలోని వివిధ పాఠశాలలకు అందించారు, సీఎం కప్పు భాగంలో దోమకొండ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయిలో ఎన్నికైన సహస్రా విద్యార్థినిని అభినం దించి చెస్ బోర్డును అందించారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ చెస్ నెట్వర్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ నారాయణ గుప్త తోపాటు గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఉదయ, హెడ్మాస్టర్స్ యశ్వంత్ రావ్, శ్రీనివాస్,ఫిజికల్ డైరెక్టర్ సాయి మౌర్య, ఆనంద్, అనిల్ కుమార్ హెడ్మాస్టర్స్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ చైతన్య సుధా వివిధ పాఠశాలల అధ్యాపకులు ,లింగుపల్లి సర్పంచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణాలను రహదారులా పక్కన తొలగించండి

## - యువజన కాంగ్రెస్ నాయకుడు సాయి చరణ్




**చర్ల, మార్చి10 ప్రజాదర్బార్.** చర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రదాన రహదారులు ఆక్రమణలకు గురయ్యాయని వాటిని తొలగించాలని యువజన కాంగ్రెస్ నాయకులు చీమకుర్తి సాయిచరణ్ మంగళవారం సర్పంచ్ పూజారి సామ్రాజ్యంకు గ్రామసభలో పిర్యాదు చేసారు. రఘుదియేటర్,తహసీల్దార్ కార్యాలయం సెంటర్, యూనియన్ బ్యాంక్, అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ సెంటర్, దగ్గర రహదారులను కొంతమంది వ్యాపారులు, గృహ యజమానులు ఆక్రమించుకోవడంతో పాటు చిరు వ్యాపారులకు అద్దెకు ఇస్తు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని పిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరిగి అనేక మంది గాయాలపాలవుతున్నారని పేర్కొన్నారు. ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. మరోవైపు రైస్ పేట పెట్రోల్ బంకు వద్ద నుండి పాతచర్ల గాందిబొమ్మ సెంటర్ వరకు విచ్చలవిడిగా మాంసం దుకాణాలను ఏర్పాటు చేయడంతో దుర్గందం వెదజల్లుతోందని పిర్యాదులో పేర్కొన్నారు. దీనికి తోడు మాసం, చేపల వ్యర్దాలను రహదారి పక్కనే పడవేయడంతో కుక్కల బెడద అదికంగా ఉంటోందని తెలిపారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే మాంసపు దుకాణాలను తక్షణమే తొలగించాలని పిర్యాదులో పేర్కొన్నారు.

# ఘనంగా బోరెడ్డి అయోధ్య రెడ్డి జన్మదిన వేడుకలు



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 10(ప్రజాదర్బార్)?** తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, అధికార ప్రతినిధి కోట సురేష్, సీనియర్ నాయకులు జివిలికపల్లి శ్రీనివాస్, కోట జహంగీర్, బొల్లారం జగదీశ్, బండారి శ్రీను, భూక్య రమేష్ నాయక్, ఆకుల అమరేందర్, గొప్ప కొండల్ రెడ్డి, కోట శ్రావణ్, కోట దాసు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ :**పెంచికల్ పేట్ మండలం బొంబాయిగూడ గ్రామపంచాయతీ మొట్లగూడ లోని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ పొట్టే ఉమామహేష్ మంగళవారం భూమి పూజ నిర్వహించారు . పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి , విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి నరేష్, నాయకులు పొట్టే మహేష్, బండి చెంద్రు, అతిక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com